ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

కమ్యూనిస్టు ప్రణాళిక
నిత్య చైతన్య పతాక

తమ్మినేని వీరభద్రం... 4వ పేజీలో

సెప్టెంబర్ 27, 2009



కాపిటలిజమ్

ఓ ప్రేమ కథ

హ్యాపీ బర్త్‌డే

(2009 సెప్టెంబర్ 27 నుంచి 2009 అక్టోబర్ 3 వరకు)

నిహారిక
1సం॥, అక్టోబర్-4
చంద్రకళ-చంద్రశేఖర్
శ్రీకాకుళం

రణదీప్‌కుమార్‌రెడ్డి
5సం॥, సెప్టెంబర్-30
రాజేశ్వరి-దస్తగిరిరెడ్డి
నాగరాజపేట-కోదాడ

ఆర్.శ్రీలక్ష్మి
2సం॥, సెప్టెంబర్-28
అరుణ-భాస్కర్
పండితాపురం-ఖమ్మం

రావూరి రీతిక(సంయుక్త)
2సం॥, అక్టోబర్-1
అరుణ-శేఖర్
గుట్టలబజార్-ఖమ్మం

పూజిత
1సం॥, సెప్టెంబర్-28
పద్మావతి-కె.శ్రీనివాస్
పవర్‌పేట-ఏలూరు

ఆహ్వానం

మీ చిన్నారులకు కూడా ఇలా పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పాలని ఆశ పడుతున్నారా! అయితే ఆలస్యం ఎందుకండి! వెంటనే పోస్ట్ కార్డు తీసుకోండి. దాని మీద మీ బాబు- పాప పేరు , పుట్టిన తేదీ, నెల, సంవత్సరం, ఊరు , తల్లిదండ్రుల వివరాలు రాసి పోస్ట్ చేయండి. అన్నట్టు కార్డు పై కలర్ ఫొటో అతికించడం మరువకండి. అయితే మీ చిన్నారి వివరాలను 15 రోజుల ముందుగానే మాకు అందేవిధంగా పంపగలరు.

మా చిరునామా
హ్యాపీ బర్త్‌డే, ప్రజాశక్తి ప్లాట్ నెం. 21/1. ఎం.హెచ్ భవన్
ఆజమాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా, బాగ్‌లింగంపల్లి,
హైదరాబాద్-500 020
email- venkateshcartoon@gmail.com

మనలో మాట

దసరా పాట



రేపే దసరా.

సరదాలకు, సంబరాలకు మారు పేరు. నాటకాలు, జానపదాలూ, రకరకాల వేషాలూ... పండగ సందడిని మరింత పెంచుతాయి. ఒకప్పుడు గ్రామాల్లో దసరా సందడంతా అయ్యవారి చుట్టూనే తిరిగేది. అయ్యవారు పిల్లల చేత బాణాలు పట్టించేవారు. రంగురంగుల కాగితాలతో ముస్తాబు చేసిన ఆ గిలకలు చూడముచ్చటగా ఉండేవి. కొత్త బట్టలు కట్టుకొని, గిలకలు చేత పట్టుకొని ఇంటింటికీ తిరుగుతూ దసరా పద్యాలు పాడడం ఓహ్... గొప్ప సరదా.

ఏ ఇంటి దగ్గర ఏ పద్యం పాడినా ఆఖర్లో తప్పనిసరిగా ఎత్తుకోవాల్సిన పాట ఒకటుండేది. అది : 'ఏ దయా మీ దయా మా మీద లేదు.' దాన్లో అభ్యర్థనలూ, డిమాండ్లూ కలగలిసి ఉంటాయి. ఎంతిస్తే తీసుకుంటారో, ఎంతిస్తే తీసుకోరో లెక్కలుంటాయి. 'అయ్యవారికి చాలు ఐదు వరహాలు... పిల్లవాళ్లకు చాలు పప్పుబెల్లాలు.' అన్న ముక్తాయింపుతో పాట ముగుస్తుంది. తరువాత ఆ ఇంటివారు ఇచ్చే సంభావన అయ్యవారికి సంతృప్తి కలిగిస్తే- గృహస్థుకు బాల దీవెనలు! లేకుంటే వాళ్ల గుమ్మం, వాకిలి నిండా ఆకులూ పూలూ నిండిపోయేలా బాణాల పరంపర! అడగడం, వివరించడం, హెచ్చరించడం, స్పందించకుంటే నిరసించడం... ఈ పాటకు ఇతివృత్తం. దసరా జాబితాలో ఇప్పుడీ సరదా లేదు. కాన్వెంట్ల చదువుతో అదెప్పుడో అటకెక్కేసింది! అలాగే సాయంత్రం ఊళ్లో ఊరేగింపు, జమ్మిపూజ, అలాయ్ బలాయ్. దానికీ మునుపటి గ్లామర్ లేదనుకోండి. టీవీ చానళ్ల పుణ్యమా అని బతకమ్మలకు మాత్రం కొత్త కళ వచ్చిపడింది.

XXX

ధరాసురుల దాడిలో ఇప్పుడు పండగ మందకొడిగా మారింది. ఒక తప్పనిసరి మొక్కుబడి అయింది. చుక్కలు దాటిన ధరలు సామాన్యులకు చిక్కే సీనేం కనపడడం లేదు. ధరలు ఎదుగుతున్నకొద్దీ మనిషి వొదిగి ఉండాలిమరి! ధరలు దరువేస్తుంటే కిక్కిరుమనకుండా భరించాల్సిన దుస్థితి! ఇక విజయోత్సాహానికి తావేదీ?

ఇప్పుడు పాత తరం దసరా పాటను మనం మార్చి పాడుకోవాలి. ఏలికల ముందు బాణాలు ఎక్కుపెట్టి- ముక్తగానం చేయాలి.

'ఏదయా మీ దయా మా మీదలేదు. ఇంతలా పెంచుట ఇది మీకు తగదు. చేతిలో లేదనకు, దించలేమనకు. తగ్గించలేమంటే తొలగేది లేదు. పట్టించుకోకుంటే వదిలేది లేదు' ★

ఈ సంచికలో....

టపా	...	2
నవ్వుల్ పువ్వుల్	...	3
కవిత్వమ్	...	8
సలహాలు	...	9
సీరియల్	...	10
తెల్సా	...	12
సినిమా	...	13
అట్టమీది కథ	...	16
ఆరోగ్యం	...	19
బాలనేస్తాలు	...	22
రుచి	...	24
క్రైమ్ కథ	...	25
కథ	...	26
కొత్తపుస్తకాలు	...	28

ఇంకా...

స్ఫూర్తి ... 4

కమ్యూనిస్టు ప్రణాళిక నిత్యచైతన్య పతాక

సమ్‌థింగ్ స్పెషల్.. 6

ఆంగ్లంలో హరికథాగానం

ఇంద్రకీలాద్రి దేవీనవరాత్రి ఉత్సవాలు ... 20



ఉద్యమకారులందరికీ స్వరాజ్యం స్ఫూర్తి

నిజాం నవాబుకు, రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణా సాయుధ పోరాటయోధురాలు మల్లు స్వరాజ్యంగారు ఉద్యమకారులందరికీ స్ఫూర్తిదాయకం. అప్పటి ఉద్యమాల్లో భాగంగా ఆమె సాంస్కృతిక దళం నిర్వహిస్తూ అనేక గేయాలు పాడి ఉద్యమకారులకు చైతన్యం కలిగించారు. 16వ ఏటనే తుపాకి పట్టిన యోధురాలు. ఎకె గోపాలన్ రచన, అమ్మ నవల ఆమెకు స్ఫూర్తి దాయకం అని చెప్పే స్వరాజ్యం గారే మరి కొంతమంది ఉద్యమకారులకు స్ఫూర్తి. 190 కిలోమీటర్ల మేర వ్యాపించి ఉన్న దట్టమైన కీకారణ్యం నల్లమల గురించి చాలా విషయాలు తెలియచేసినందుకు అభినందనలు. కీకారణ్యం అయినప్పటికీ చెంచులు, సుగాలీల తండాలు నివసించడం ఎంతో ఆశ్చర్యంగా వుంది.

టి. శ్రీరామమూర్తి,
గాజువాక, విశాఖ.

ప్రతి ఒక్కటీ చదవాలని వుంది

సెప్టెంబర్ 13 ప్రజాశక్తి ఆదివారం అనుబంధంలోని ప్రతీ శీర్షిక మా ఇంటిల్లిపాదిని అమితంగా ఆకట్టుకుంది. రుచి పేజీలో వివిధ రకాల వంటకాల గురించి విపులంగా వివరిస్తున్నారు. విజ్ఞాన వీచికలోని విషయాలను చదివి కత్తిరించి మా పాఠశాల గోడలమీద విద్యార్థులు చదివే విధంగా అమర్చుతున్నాను. ఆరోగ్యం పేజీ చాలా బాగుంటోంది. బాలనేస్తాలు ' పేజీలు అమితంగా ఆకట్టుకుంటున్నాయి. పోలికలు చెప్పడం, బొమ్మలు గీయడం తదితరాలు విద్యార్థులచే ప్రాక్టీస్ చేయిస్తున్నాం. నవ్వుల్ పువ్వుల్ చదివి విద్యార్థులకు చెబితే తరగతి గదినిండా నవ్వుల్ పువ్వుల్ నిండిపోతున్నాయి. పిల్లలు కడుపుబ్బా నవ్వి సంతోషిస్తున్నారు. కవిత్వమ్ బాగుంటోంది. ఆదివారం ఎప్పుడు వస్తుందా? ఎప్పుడు స్నేహ చదువుదామా అనే ఆతృతతో వుంటాము.

చూడముచ్చటైన శీర్షికలతో మమ్ములను ఆనంద పారవశ్యంలో ముంచెత్తుతున్న స్నేహకు ధన్యవాదాలు.

కామిడి సతీష్‌రెడ్డి,
పరకాల, వరంగల్.

'రుచి' మధురం

సామాన్యుడు కాలెట్టలేని ఐదు నక్షత్రాల హోటళ్లలో దిగే మంత్రులను ఎవరు అడ్డుకుంటారు? నక్సలైట్లు తిరిగే నల్లమల అడవుల్లో వైఎస్ఆర్ దుర్మరణంతో కాంగ్రెస్ పరిస్థితి ఏవిధంగా వుంటుందో! చెంచులు నివశించే నల్లమల ఖరీదైన అటవీ సంపదతో, భయంకరమైన జీవాలతో చరిత్రలో నిలిచిపోయింది. రుచిలో అవిశ, మునగాకు కూరలు, కందఅట్టు, బంగాళదుంప పులుసు మధురమైన రుచులు అని చెప్పొచ్చు.

వాస్తు రామచంద్ర,
రాంజీనగర్, నెల్లూరు.

ఆశ్చర్యపోయాం 'తెల్సా'

ఈవారం తెల్సాలో బుల్లెట్ బుల్లోడు గురించి చదివి ఎంతగానో ఆశ్చర్యపోయాం. మూడేళ్ల పిల్లాడు అసలు బైక్ ఎలా నడుపుతున్నాడో తెలుసుకున్నాం. కానీ అది ప్రమాదకరంగా కూడా అనిపిస్తోంది. కాదంటారా? మల్లు



స్వరాజ్యం గారికి స్ఫూర్తినిచ్చిన పుస్తకాలైన ఎ.కె.గోపాలన్ పుస్తకం, అమ్మ పుస్తకాలు ఎవ్వరికైనా నచ్చి తీరాల్సిందే. అంతే కాదు మరెందరికో స్ఫూర్తిని పెంపొందించాయి. చూద్దామాలో మారుతున్న ఆదివాసీ జీవితాలు అంటూ త్రిపుర గురించి, అక్కడి ఆదివాసీల జీవన విధానం గురించి, వారిలో వచ్చిన మార్పు గురించి ఇంత వివరంగా తెలియజేసినందుకు ధన్యవాదాలు. కీకారణ్యమైన నల్లమల అడవుల గురించి వినడమే కానీ చూసింది లేదు. ఆ అభయారణ్యం గురించి, అక్కడి నిర్మాణాలైన ప్రాజెక్టుల గురించి, అటవీ సంపద గురించి, వన్య జీవుల గురించి ఎంతో వివరణ ఇచ్చినందుకు ఆనందంగా వుంది. సినిమా శీర్షికలో మాకు తెలియని ఎన్నో విషయాలు తెలుసుకున్నాం.

సరోజ, ఏలూరు.

★

కథలకు ఆహ్వానం

మన చుట్టూ అనేక సంఘటనలు జరుగుతుంటాయి. వీటిలో ఎన్నో సంఘటనలు మనసును మెలిపెడుతుంటాయి. అవి సామాజికమైనవి కావచ్చు. ఆర్థికమైనవి కావచ్చు. మరేవైనా కావచ్చు. వాటిని ప్రతిబింబించే... బాధితులను చైతన్యపరిచే... సామాజిక స్పృహ కలిగించే... కథలను మాకు పంపండి. ప్రచురిస్తాం. ఆకర్షణీయమైన పారితోషికం వుంటుంది. అయితే తెల్లకాగితం మీద ఒకవైపు మాత్రమే రాయాలి. రాతలో ఏడు కాగితాలకు మించకూడదని మనవి.

మా చిరునామా:
కథ శీర్షికకు, ఆదివారం అనుబంధం, ప్రజాశక్తి, మోటూరు హనుమంతరావు భవన్, 21/1, ఆజామాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా, హైదరాబాదు.

నవ్వుల్ - పువ్వుల్

పురుగులు

టర్కీ వాళ్ళను టర్క్స్ అని పిలుస్తారు. మరి జర్మనీ వాళ్ళనూ..' పాఠం చెబుతోంది టీచర్. 'నాకు తెలుసు టీచర్' చెప్పాడు బంటీ. 'ఏమంటారు?' 'జెర్మ్స్' జవాబిచ్చాడు బంటీ.

మూడు టిక్కెట్లు

భర్త : ఈరోజు ఆదివారం కదా! బాగా ఎంజాయ్ చేద్దామని సినిమా టిక్కెట్లు మూడు తెచ్చా.



భార్య : మూడెందుకు? మనం ఇద్దరమే కదా!

భర్త : ఒకటి నీకు, మిగతా రెండూ మీ అమ్మ నాన్నలకు.

నా వెనకే

బుజ్జి : నాన్నా బజారుకెళ్ళి పెన్సిల్ తెచ్చుకుంటాను డబ్బులివ్వు.

తండ్రి : చీకటిపడింది. కదమ్మా, రేపు పెందలాడే వెళ్ళి తెచ్చుకుందువులే.

బుజ్జి : భయం లేదులే నాన్నా పక్కింటి గోపాలూ ఎదురింటి భాస్కరూ వెనకింటి రమేషూ అందరూ నా వెనకే వస్తారు కదా.



తండ్రి : వాళ్ళంతా నీ వెనక ఎందుకొస్తారమ్మా?

బుజ్జి : అక్కతో కలిసి వెళ్తున్నాలే నాన్నా.

ఏది?

లక్ష్మి రాత్రి పన్నెండు గంటలకి తన భర్తని నిద్ర లేపింది. నాగరాజు కళ్ళు నులుముకుంటూ....

'ఏం కొంపమునిగింది? ఇంత రాత్రి నిద్ర లేపావు? అన్నాడు.

'అక్కడ చూడండి వంటింట్లోకి దొంగ వచ్చాడు. నేను చేసిన కేకు తినేస్తున్నాడు.' అంది.

భర్త 'పోలీసుల్ని పిలవమంటావా? అంబులెన్స్ వాళ్ళకి ఫోన్ చెయ్యమంటావా?' అన్నాడు.

ఏకాభిప్రాయం

విడాకులు ఎందుకు తీసుకోవాలనుకుంటున్నారు?' భార్యాభర్తల్ని ఉద్దేశించి అడిగాడు జడ్జి. 'పెళ్లైన ఈ ఆరువారాల్లో అన్నీ గొడవలే. ఆమె చెప్పింది నాకు నచ్చదు. నేను చెప్పింది ఆవిడకు నచ్చదు. ఏ విషయంలోనూ ఏకాభిప్రాయం కుదరడంలేదు' అన్నాడు భర్త.

'ఆయన చెబుతున్నది తప్పు. మా పెళ్లై ఆరుకాదు ఏడు వారాలైంది' కోపంగా అరిచింది భార్య.

సంపాదించినవి

నాగరాజు : ఎందుకోయ్! అంత దిగులుగా ఉన్నావు?

చంద్రశేఖర్ : ఏం చెప్పమంటావు. ఇవాళ పేకాటలో అయిదువందల రూపాయలు పోయాయి. ఇంటికి వెళితే నా భార్య నా పని పడుతుంది.

నాగరాజు : బాధపడకు, ఈ రోజుకి నేను ఆ డబ్బులు సర్దుతాను. నా భార్యకు చూపించి మళ్ళీ రేపు నాకు తెచ్చి ఇచ్చేయ్!

చంద్రశేఖర్ : చాలా థ్యాంక్స్‌రా. అలాగే ఇంకో అయిదు వందలు కూడా సర్దు.

నాగరాజు : నువ్వు పోగొట్టుకున్నవి అయిదువందల రూపాయలే కదా!

చంద్రశేఖర్ : మా ఆవిడతో పేకాటలో అయిదు వందల రూపాయలు సంపాదించానని చెప్పడానికి.

జోక్స్ పంపాల్సిన మా చిరునామా : నవ్వుల్ పువ్వుల్ శీర్షికకు, ఆదివారం అనుబంధం, ప్రజాశక్తి, మోటూరు హనుమంతరావు భవన్, 21/1, ఆజమాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా, హైదరాబాదు.

స్ఫూర్తి



తమ్మినేని వీరభద్రం
సిపిఐఎం కేంద్రకమిటీ సభ్యులు

కమ్యూనిస్టు ప్రణాళిక నిత్యచైతన్య పతాక

మాది కమ్యూనిస్టు కుటుంబం. మానాన్న నైజాం వ్యతిరేక పోరాటంలో చురుకుగా పాల్గొన్నాడు. ఈ నేపథ్యంలో సహజంగానే చిన్నప్పటినుండీ కమ్యూనిస్టు భావాలను ఇష్టపడేవాణ్ణి. దొరికిన పుస్తకాలన్నీ చదువుతుండేవాణ్ణి. విద్యార్థిగా ఉన్నపుడు మా గ్రామానికి బోస్ వచ్చేవారు. ఆయన ప్రస్తుతం సిపిఐ (యం.యల్) ప్రజాపంథా రాష్ట్రకార్యదర్శి. నేను కోదాడ కాలేజీలో చదువుతున్నపుడు మా రూమ్‌కు విజయ్‌కుమార్ తరచుగా వచ్చేవాడు. ఆయన నక్సల్స్ గ్రూపుల్లో ఒక గ్రూపుకు నాయకుడు. నడిగూడెం బ్యాంకు దోపిడీలో ప్రముఖుడు. ఈ ఇద్దరి కుటుంబాలు మా కుటుంబానికి, గ్రామానికి సన్నిహితంగా ఉండేవి. మాది సిపియం కుటుంబం అయినప్పటికీ వీరి ప్రభావంతో మొదట తీవ్రవాద సాహిత్యం చదవటం, పంచటం చేసేవాణ్ని. అప్పటికే మావో రచనలు, కమ్యూనిస్టు ప్రణాళిక, స్టాలిన్ 'చారిత్రక భౌతికవాదం' తదితర రచనలు చదివాను. అయితే అప్పట్లో నాకు పూర్తిగా అర్థమయ్యాయని చెప్పలేను.

ఆ సమయంలో మా గ్రామంలో రాజకీయఘర్షణలు జరుగుతున్నాయి. నాకు గ్రామరాజకీయాలతో ఎలాంటి సంబంధం ఉండేదికాదు. ఏ సంఘటన జరిగినా దాంట్లో ఉన్నవాళ్లనూ, లేనివాళ్లనూ మూకుమ్మడిగా కేసుల్లో ఇరికించటం ఆనవాయితీగా ఉండేది. నాయకుడి కొడుకును గాబట్టి అలాంటి ఒక కేసులో నన్ను కూడా తప్పుగా ఇరికించి జైలుకు పంపారు. ఈ కేసుతో నా జీవితం మంచి మలుపు తిరిగింది. ఎందుకంటే ఆ కేసులో మా ప్రాంతంలోని చాలామంది సిపియం నాయకులను నిర్బంధించారు. డివిజన్‌లోని సీనియర్ నాయకులందరితో కలిసి కొన్ని మాసాలపాటు జైలులో ఉన్నాను. జైలులో పార్టీ సిద్ధాంతాలు, రాజకీయాల గురించి ఎడతెగని చర్చలు జరిగేవి. తెలంగాణా పోరాటం గురించి, సుందరయ్య, బసవపున్నయ్య రచనలు (గుణపాఠాలు, వాస్తవాలు) అక్కడే చదివాను. బసవపున్నయ్య ఉపన్యాసాలన్నా, వ్యాసాలన్నా నాకు బాగా ఇష్టం. "మితవాద కమ్యూనిస్టులారా మీ ప్రయాణం పూర్తయిందా?" పుస్తకాన్ని కొన్ని పదులసార్లు చదివి ఉంటాను. మా ప్రాంతంలో సిపిఐతో మాకు మొదటి నుండీ ఘర్షణలుండటం ఇందుకు కొంత కారణమైఉంటుంది.

నేను యువజనసంఘంలో పనిచేస్తున్నపుడు టీచర్ ట్రైనింగ్ క్లాసులకు వెళ్లాను. మాకు అర్థశాస్త్రంలో కామ్రేడ్ నండూరి ప్రసాదరావుగారు తర్ఫీదు ఇచ్చారు. క్లాసులు చెప్పే అవసరం కోసం ఆ పుస్తకాలు బాగా చదివేవాణ్ని. మార్క్స్, ఎంగెల్స్ ఆర్థిక రచనలు చిన్న బుక్‌లెట్స్ చాలానే చదివాను. నికిటిన్ అర్థశాస్త్రం, నండూరి ప్రసాదరావుగారి రాజకీయ అర్థశాస్త్రం ఇంకా ఈ అంశానికి సంబంధించిన కొన్ని సోవియట్ రచనలు చదివాను. జిల్లాలో చాలాసార్లు చాలాచోట్ల అర్థశాస్త్ర పాఠాలు చెప్పాను. ఈ పరిజ్ఞానం నాకపుడు కాలేజీ ఉత్సవాలలో పి.డి.యస్.యు వాళ్లను ఉపన్యాసాలలో తిప్పికొట్టడానికి కూడా పనికివచ్చేది. కాలేజీ ఉత్సవాలలో వివిధ విద్యార్థి సంఘాల తరఫున హాజరయ్యే వక్తల సంవాదాలు అపుడు పెద్ద చర్చనీయాంశంగా ఉండేవి.

కామ్రేడ్ వెంకటపతి గారి వత్తిడితో గుంటూరు జిల్లా చేజర్లలో మొదటిసారి పార్టీకార్యక్రమం క్లాసు చెప్పాల్సివచ్చింది. పార్టీ కార్యక్రమం క్లాసు చెప్పాలంటే సబ్జక్టులూ తెలిసి ఉండాలి. గతితర్కం, సమాజపరిణామం, అర్థశాస్త్రం, జాతీయోద్యమం, కులం- మతం, పార్టీనిర్మాణం తెలిసిఉండాలి. అందువల్ల నా అధ్యయనం ఇంకాస్త పెరిగింది. ఈ కాలంలో ఎక్కువగా క్లాసులు చెప్పాల్సిన అవసరమే నన్ను అధ్యయనానికి పురిగొల్పిన ప్రధాన కారణం. కామ్రేడ్ యల్.బి.జి కలిసినపుడల్లా నేను చదివిన పుస్తకాల గురించి వాకబు చేసేవాడు. ఆయన ప్రధానంగా విప్లవాల చరిత్రలు, జీవిత చరిత్రలు, పార్టీ డాక్యుమెంట్లు సూచించేవాడు. పాటూరు రామయ్యగారు ప్రజాశక్తిలో ఉన్నపుడు బాగా చదివేవాడు. విజయవాడ వెళ్లినపుడల్లా ఆయన కలుస్తుండేవారు. నాపట్ల శ్రద్ధ వహించి పుస్తకాలు సూచించేవారు. ఆయన ఎమ్మెల్యే అయింతర్వాత నన్ను వదిలేసాడు. స్టాలిన్ వివాదాస్పదుడుగా ఉన్నకాలంలో వచ్చిన 'స్టాలిన్‌యుగం' పుస్తకం చదివాను. స్టాలిన్ గురించీ, ఉగ్రవాదులను వ్యతిరేకిస్తూ కామ్రేడ్ యం.హెచ్ రచనలు నాపై చాలా ప్రభావం కలిగించాయి.

ఉద్యమవిస్తరణకోసం అధ్యయనం అనేది నావిషయంలో కామ్రేడ్ రాఘవులు పరిచయం తర్వాతే ప్రారంభమైంది. అధ్యయనం గురించి ఆయనతో సుదీర్ఘచర్చలు సాగేవి. కొన్నిసార్లు చర్చించటం కోసమే ప్రత్యేకంగా విశాఖపట్నం వెళ్ళేవాణ్ని. ఈ చర్చలన్నీ ప్రారంభంలో రాజకీయ విద్య, సిలబస్ రూపకల్పన, ఏ సబ్జక్టును ఎలా డీల్ చేయాలి అనే రూపంలోనే ఎక్కువగా జరిగేవి. కామ్రేడ్ రాఘవులు నాకు ఉత్తరాలు రాసేవాడు. రాజకీయవిద్యను విస్తరణకు ఉపయోగించటం ఎలా అనేది వాటిలో విస్తారంగా చర్చించేవాడు. ఆయనతో చర్చలు నా అవగాహనకు మరింత పదును పెట్టాయి. ఈ చర్చలు క్లాసు చెప్పే పద్ధతులను మార్చేసాయి.

ఖమ్మం స్టడీ సర్కిల్ ప్రారంభమయ్యాక మార్క్స్

మణుగూరులో అనుకుంటాను కామ్రేడ్ రాఘవులు కమ్యూనిస్టు ప్రణాళికకు జోడించి పార్టీకార్యక్రమం క్లాసు చెప్పాడు. నేను మళ్లీ 'కమ్యూనిస్టు ప్రణాళిక' అధ్యయనం ప్రారంభించాను. గతితర్క చలన నియమాలను మానవసమాజ పరిణామానికి అద్భుతంగా అన్వయించిన మార్క్స్, ఎంగెల్స్‌ల రచన అది. మార్క్స్ అనేక విషయాలలో శాస్త్రీయ నిర్ధారణలకు వచ్చిన పద్ధతిని వివరించి, భారతదేశంలో విప్లవ దశల గురించి, స్వభావం గురించి మార్క్సిజంను అన్వయించి చెప్పటం జరిగేది. ఫ్యూడల్, బూర్జువా వైరుధ్యం గురించిన అవగాహనకు కమ్యూనిస్టు ప్రణాళిక ఒక వెలుగు లాంటిది. పారిస్‌కమ్యూన్ తర్వాత ప్రపంచవ్యాప్తంగానే ఆ రెండువర్గాల రాజీధోరణిని క్లాసులో వివరించి, భారతదేశంలో బూర్జువా, భూస్వామ్యవర్గాల మిలాఖత్‌ను అన్వయించేవాళ్లం.



క్యాపిటల్, మోరిస్ కార్న్‌ఫోర్త్ గతితార్కిక భౌతికవాదం, లెనిన్ మెటీరియలిజం ఎంపిరియో క్రిటిసిజం, జార్జిలుకాక్స్, ఆల్తూసర్ రచనలు, ఇంకా చాలా పుస్తకాలు అధ్యయనం చేసాం. పొట్లూరిగారి సాంగత్యం సైన్సు అధ్యయనానికి పురిగొల్పింది. జె.డి.బెర్నాల్ చరిత్రలో సైన్సు, అలెన్‌వుడ్-బెడ్‌గ్రాంట్‌ల రీజన్ ఇన్ రివోల్ట్, క్రిస్టపర్ కాడ్వెల్ క్రైసిస్ ఇన్ ఫిజిక్సు ఇలా కొన్ని పుస్తకాలు చదివాను. హెగెల్ ఇంకా మా స్టడీ సర్కిల్‌కు కొరుకుడు పడటంలేదు. ఈ స్టడీసర్కిల్ కార్యకర్తల కాన్ఫిడెన్స్‌ను అమోఘంగా పెంచుతోంది.

మణుగూరులో అనుకుంటాను కామ్రేడ్ రాఘవులు కమ్యూనిస్టు ప్రణాళికకు జోడించి పార్టీకార్యక్రమం క్లాసు చెప్పాడు. నేను మళ్లీ 'కమ్యూనిస్టు ప్రణాళిక' అధ్యయనం ప్రారంభించాను. గతితర్క చలన నియమాలను మానవసమాజ పరిణామానికి అద్భుతంగా అన్వయించిన మార్క్స్, ఎంగెల్స్‌ల రచన అది. మార్క్స్ అనేక విషయాలలో శాస్త్రీయ నిర్ధారణలకు వచ్చిన పద్ధతిని వివరించి, భారతదేశంలో విప్లవ దశల గురించి, స్వభావం గురించి మార్క్సిజంను అన్వయించి చెప్పటం జరిగేది. ఫ్యూడల్, బూర్జువా వైరుధ్యం గురించిన అవగాహనకు కమ్యూనిస్టు ప్రణాళిక ఒక వెలుగు లాంటిది. పారిస్‌కమ్యూన్ తర్వాత ప్రపంచవ్యాప్తంగానే ఆ రెండువర్గాల రాజీధోరణిని క్లాసులో వివరించి. భారతదేశంలో బూర్జువా, భూస్వామ్యవర్గాల మిలాఖత్‌ను అన్వయించేవాళ్లం.

వ్యవసాయకూలీ పోరాటాలు ఖమ్మం జిల్లాలో విస్తృతంగా జరిగాయి. జిల్లాలో రైతాంగం కూడా గణనీయసంఖ్యలో వామపక్ష ఉద్యమాల వెనుక ఉన్నారు. పార్టీ శాఖల్లోకూడా చాలాసందర్భాలలో ఒక చర్చ జరిగింది. ఏమంటే కూలీ రేట్లు ఇలా ఎన్నాళ్లు, ఎంతదాకా పెంచుకుంటూ పోతారు. దీనికి అంతు ఎక్కడైనా ఉందా? ఈ ప్రశ్నలు పార్టీశ్రేణులను కూడా అపుడపుడు సందిగ్ధంలో పడేస్తుండేవి. ఈ విషయాల తర్ఫీదుకోసం పాల్వంచలో వ్య.కా. కార్యకర్తల వర్క్‌షాప్ జరిగింది. కూలీలు సవ్యంగా బ్రతకటానికి ఎంత సరిపోతుంది? అనే వాదనలను "అసలు కూలీలే లేని సమాజం - స్వంత ఆస్తిలేని సమాజం" అనే కమ్యూనిస్టు ప్రణాళిక భావాలను వివరించి కార్యకర్తలకు చక్కటి అవగాహనను కల్పించగలిగాం. ఈ వర్క్‌షాప్‌లోనే 'వ్యవసాయరంగంలో పార్టీ కర్తవ్యాలు' డాక్యుమెంటును కూడా వివరించటం జరిగింది. ఈ తర్ఫీదు ఇవ్వటానికి ప్రణాళిక అధ్యయనం నాకెంతగానో తోడ్పడింది.

1996 లో నేను పార్లమెంట్ కు ఎన్నికయ్యాను. ఒకసారి పార్లమెంటులో వ్యవసాయకార్మిక చట్టం గురించి మాట్లాడాను. ఆరోజు నా ప్రసంగం ఇలా ప్రారంభించాను "అధ్యక్షా.. ఇపుడు సమయం మధ్యాహ్నం 12.30 కావస్తోంది. ఇంకాసేపట్లో మనందరికీ ఆకలవుతుంది. మీరు లంచ్‌టైం ఇస్తారు. మనం భోజనం చేస్తాం. కానీ ఈ భోజనం ఎక్కడినుండి వస్తోంది? గ్రామాల్లో రైతులు, కూలీల కష్టంలోంచి. ఈ దేశంలో అందరికీ చట్టాలు చేసిన ఈ పార్లమెంటు, మనందరికీ అన్నం పెట్టిన ఆ కూలీలకు చట్టమెందుకు చేయదు? ఈ చట్టాలు ఉన్నవాళ్ల చుట్టాలు గాబట్టా?..." ఇలా సాగింది నా ప్రసంగం. కమ్యూనిస్టు ప్రణాళికలోని "మీ బూర్జువా వర్గం యొక్క కోరికలు, సమస్త జనులూ ఆచరించాల్సిన చట్టంగా రూపొంది న్యాయశాస్త్రమైంది" అనే విశ్లేషణ ఆనాటి నా ప్రసంగానికి స్ఫూర్తినిచ్చిన అంశం.



ప్రత్యేకించి మహిళల గురించి చెబుతూ "కమ్యూనిస్టులు స్త్రీలను సమిష్టి ఆస్తిగా చేస్తారని బూర్జువాలంతా ఒకటే పొలికేకలు పెడుతున్నారు. బూర్జువాకు తన భార్య కేవలం ఉత్పత్తిసాధనంగా కనపడుతుంది. ఉత్పత్తి సాధనాలను సమిష్టిగా ఉపయోగించుకుంటాము అన్నమాట అతని చెవులబడగానే స్త్రీలకు కూడా అదే గతి సంభవిస్తుందని అతను నిర్ణయించుకుంటాడు. బూర్జువా బుద్ధికి అంతకు మించిన ఆలోచన ఎలా వస్తుంది?" అంటారు. ఈనాడు కమ్యూనిస్టు పార్టీలు, ఉద్యమాలపై రాజకీయప్రత్యర్థులు చేసే ప్రచారదాడులను అర్థం చేసుకోవటానికి, తిప్పికొట్టడానికి ప్రణాళికలోని అంశాలు ఎంతగానో తోడ్పడుతున్నాయి.

జీవితంలో పెరుగుతున్న వేగం, పట్టణీకరణ, వృత్తుల నాశనం, కుటుంబ సంబంధాలు ఆర్థిక సంబంధాలుగా దిగజారటం, మార్కెట్లకోసం ప్రపంచీకరణ, పరిశ్రమల జాతీయ పునాది తొలగిపోవటం వగైరా విషయాలద్వారా పెట్టుబడిదారీ విధాన అనివార్య పరిణామాన్ని మార్క్స్, ఎంగెల్సులు కమ్యూనిస్టు ప్రణాళికలో వివరించిన తీరు అద్భుతం. ఈ దోపిడీ సమాజంలో మనకు కన్పించే ఏ అంశాన్నైనా తేలికగా అర్థం చేసుకోవటానికి ఈ అవగాహన తోడ్పడుతుంది.

'కమ్యూనిస్టు ప్రణాళిక'లో నాకు ఇంకా బాగా నచ్చిన భాగం బూర్జువాలు కమ్యూనిస్టులపై చేసే విమర్శలను ప్రస్తావిస్తూ, వారి వైఖరుల్ని చీల్చిచెండాడిన తీరు. ఆస్తి గురించీ, వ్యక్తిత్వం గురించీ, సంస్కృతి గురించీ, న్యాయశాస్త్రం గురించీ, కుటుంబం గురించీ, విద్య గురించీ, స్త్రీల గురించీ, జాతీయత గురించీ, నిత్య సత్యాలైన నీతి సూత్రాల గురించీ మార్క్స్, ఎంగెల్సు చెప్పిన విషయాలు, పద్ధతీ మహాద్భుతం. ప్రత్యేకించి మహిళల గురించి చెబుతూ "కమ్యూనిస్టులు స్త్రీలను సమిష్టి ఆస్తిగా చేస్తారని బూర్జువాలంతా ఒకటే పొలికేకలు పెడుతున్నారు. బూర్జువాకు తన భార్య కేవలం ఉత్పత్తిసాధనంగా కనపడుతుంది. ఉత్పత్తి సాధనాలను సమిష్టిగా ఉపయోగించుకుంటాము అన్నమాట అతని చెవులబడగానే స్త్రీలకు కూడా అదే గతి సంభవిస్తుందని అతను నిర్ణయించుకుంటాడు. బూర్జువా బుద్ధికి అంతకు మించిన ఆలోచన ఎలా వస్తుంది?" అంటారు. ఈనాడు కమ్యూనిస్టు పార్టీలు, ఉద్యమాలపై రాజకీయప్రత్యర్థులు చేసే ప్రచారదాడులను అర్థం చేసుకోవటానికి, తిప్పికొట్టడానికి ప్రణాళికలోని అంశాలు ఎంతగానో తోడ్పడుతున్నాయి.

ఇక చివరిగా కమ్యూనిస్టుల మనోనిబ్బరాన్ని పెంచే మరో అంశం వుంది. 'కమ్యూనిస్టు ప్రణాళిక' 1888 ఇంగ్లీషు కూర్పుకు ముందుమాటలో ఎంగెల్స్ ఈ విషయాలు రాశారు. 1848లో పారిస్ తిరుగుబాటు ఓడిపోయిన తర్వాత కార్మికవర్గ ఆకాంక్షలు వెనుకపట్టు పట్టాయి. ఎక్కడ కార్మికోద్యమాలు సజీవంగా కనపడినా క్రూరంగా అణచివేసారు. 1852లో కమ్యూనిస్టులీగు కేంద్రకమిటీ సభ్యులందరినీ అరెస్టు చేసి 'కోలోను' కుట్రకేసు నడిపి శిక్షలు వేసారు. 'ఇక ప్రణాళిక మరుగున పడక తప్పదనిపించింది' తిరిగి కార్మికవర్గం కోలుకున్నాక మొదటి ఇంటర్నేషనల్ ఏర్పడింది. అయినా ఆ ఇంటర్నేషనల్ కార్యక్రమంగా 'కమ్యూనిస్టు ప్రణాళిక'ను ప్రకటించలేకపోయారు. 'అందరికీ ఆమోదయోగ్యమైన కార్యక్రమాన్ని' మార్క్స్ రాయాల్సి వచ్చింది.

అపుడు మార్క్స్ ఇలా అనుకున్నారు. 'పెట్టుబడికి వ్యతిరేకంగా జరిగే పోరాటాలే, వాటిలో సంభవించే ఎగుడుదిగుడులే, ముఖ్యంగా అపజయాలే తమకు ఏమార్గాలు ఫలితాలు ఇవ్వవో ప్రజల బుర్రలకుఎక్కేట్లు చేస్తాయి. ఇది కార్మికవర్గ విముక్తికి గల అసలు నియమాలను సంపూర్ణంగా అవగాహన చేసుకోవటానికి దారితీస్తుంది'. మార్క్స్ అనుకున్నది నిజమైంది అంటాడు ఎంగెల్స్. మొదట కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ స్వీకరించలేకపోయిన కమ్యూనిస్టు ప్రణాళిక తర్వాత ప్రపంచ ప్రజలను బైబిల్‌కంటే మించి ఆవహించింది. కార్యాచరణకు పురిగొల్పింది. విజయాలు సాధించింది.

కమ్యూనిస్టు ప్రణాళిక ఇచ్చే ఈ అవగాహన, ఉద్యమంలో, పార్టీలో వచ్చే ఆటుపోట్లు నిబ్బరంగా తట్టుకోవటానికి నాకెంతగానో తోడ్పడింది.

★

భారతీయ పురాణగాధలను ప్రజల్లోకి తీసుకుపోయేందుకు హరికథాగానం నాడు ఒక సాధనంగా ఉండేది. రాజుల కాలంలో ఆదరణ లభించిన హరికథలకు రెండు దశాబ్దాల క్రితం వరకు ప్రజాదరణ లభించింది. టీవీ ప్రభావం పెరిగిన తర్వాత అనేక కళలతోపాటు హరికథలకు కూడా ఆదరణ తగ్గింది. జాతీయోద్యమంలో ప్రజలను చైతన్యపరిచే వాటిలో బుర్ర కథలు, జెముకులపాట లాంటి వాటితోపాటు రాజకీయ హరికథలకు మంచి ఆదరణ లభించింది. హరికథ భాగవతార్‌లకు ప్రత్యేక వేషధారణ ఉంటుంది. హరికథకు ఆదిభట్ల నారాయణదాసు ఆద్యుడని చెబుతారు. ఆయన బహుభాషల్లో హరికథ వినిపించేవారు. ఆ తర్వాత ఆయన వారసత్వాన్ని బెనర్జీ అందిపుచ్చుకున్నారు. ఏడుపదులు పైబడినా నేటికీ ఉత్సాహంగా ఆంగ్లంలో హరికథాగానం చేస్తూ ప్రేక్షకుల మన్ననలు పొందుతున్నారు. మరి ఆ విశేషాలేంటో తెల్సుకుందామా!



ఆంగ్లంలో హరికథాగానం

జాతీయోద్యమ కాలంలో పరభాషల్లో కూడా హరికథాగానం చేసి నారాయణదాసు పలువురి ప్రశంసలను పొందారు. విజయనగరం సంస్థానంలో తెల్లదొరల కోరిక మేరకు అప్పటికప్పుడు ఆదిభట్ల సిద్ధమై సీతారామకల్యాణం కథను వినిపించారు. ఆంగ్లంతోపాటు పార్సీ తదితర భాషల్లోనూ హరికథ చెప్పడం ఆదిభట్ల అలవాటు చేసుకున్నారు. చెప్పే సమయం తక్కువైనప్పటికీ కథను కట్టె.. కొట్టే.. తెచ్చే అన్న విధంగా క్లుప్తీకరించేవారు. అదంతా జాతీయోద్యమ కాలం నాటి రోజులు. ఆ తర్వాత ఎంతమంది హరికథా భాగవాతర్లు వచ్చినా మాతృభాషను వీడలేదు. పరభాష వైపు చూడలేదు. మళ్లీ 20 ఏళ్ల క్రితం ఆదిభట్ల నారాయణదాసు వారసత్వాన్ని శ్రీకాకుళం జిల్లా వాసి దూసి బెనర్జీ స్వీకరించారు.

ఎన్టీఆర్ వాక్కే ప్రేరణ

ఆంగ్లభాషలో హరికథాగానానికి శ్రీకారం చుట్టారు బెనర్జీ. అందుకు కీర్తిశేషులు ఎన్టీరామారావు వాక్కు ప్రేరణ కావడం విశేషం. 1988లో ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో హైదరాబాద్ తెలుగు లలిత కళాతోరణం హరికథాగానం చేసేందుకు దూసి బెనర్జీకి అవకాశం లభించింది. ఆనాడు ఎన్టీఆర్ సమక్షంలో అరగంట పాటు సీతాకల్యాణం కథను వినిపించారు. అప్పుడు ఎన్టీఆర్‌లోని కళాభిమానం వెలుగు చూసింది. శ్రీకాకుళం జిల్లాలోని హరికథా పితామహుడు ఆదిభట్ల నారాయణదాసు ఆయనకు మదిలో మెదిలారు. శ్రీకాకుళం నుంచి బెనర్జీ వచ్చారని తెలుసుకున్న ఎన్టీఆర్ ఆయనతో ప్రత్యేకంగా మాట్లాడారు. 'ఆదిభట్ల నారాయణదాసు ఆంగ్లంలో హరికథాగానం చేశారని చరిత్రలో విన్నాం. అలాంటి ప్రయత్నం మీరేమైనా చేశారా! ఎందుకు ప్రయత్నించకూడదని' ఎన్టీఆర్ ఆనాడు బెనర్జీని కోరారు. ఇంత వరకు అలాంటి ప్రయత్నం చేయలేదు. కొన్ని గంటలు సమయం ఇస్తే ఆ ప్రయత్నం చేస్తానని బెనర్జీ బదులిచ్చారు. ఆంగ్లభాషలో సంపూర్ణ పరిజ్ఞానం లేకున్నా.. మిత్రుల సహాయంతో ప్రయత్నం చేశారు. అదే రోజు సాయంకాలం ఎన్టీఆర్ ముందు దాదాపు 20 నిమిషాలు ఆంగ్లంలో హరికథాగానం చేశారు. 'ఆదిభట్ల



బెనర్జీ

నారాయణదాసు చరిత్ర విన్నాను.. ఇప్పుడు ప్రత్యక్షంగా వింటున్నాను. సంతోషంగా ఉంద'ని ఎన్టీఆర్ చెప్పడంతో బెనర్జీ ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ఆ సందర్భంగా బెనర్జీని ఎన్టీఆర్ దుశ్శాలువతో సత్కరించారు. అప్పటి నుంచి అవకాశం లభించిన ప్రతి సందర్భంలోనూ రసజ్ఞుల కోరిక మేరకు బెనర్జీ ఆంగ్లంలో హరికథాగానం చేయడంలో సఫలీకృతులయ్యారు. నేడు హరికథా భాగవతార్‌గా బెనర్జీ గుర్తింపు పొందినప్పటికీ కళా, సాంస్కృతిక రంగాల్లో ఆయన తనకంటూ ఒక స్థానాన్ని సంపాదించుకున్నారు. ఆర్థిక ఆటుపోట్లతో జీవనం కష్టమైనప్పటికీ ఆయన కళారంగం నుంచి దూరం కాలేదు. 72 ఏళ్ల వయసులో ఇప్పటికీ బెనర్జీ హరికథా భాగవతార్‌గానే జీవితాన్ని కొనసాగిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యాన హరికథా మహోత్సవాల్లో బెనర్జీ (2005లో)

గురువు ప్రోత్సాహం మరువలేనిది..

హరికథా భాగవతార్‌గా పేరు తెచ్చుకోవడానికి తన గురువు టి.దానయ్య కారణమని బెనర్జీ గర్వంగా చెబుతారు. 1969-70 కాలంలో దానయ్యతో పరిచయమైన తర్వాత బెనర్జీ సామర్థ్యాన్ని, వాగ్ధాటిని చూసి 'నువ్వు హరికథలను చెబితే బాగా రాణిస్తావు. ప్రయత్నం చేస్తే మంచిద'న్న సలహా ఇచ్చారు. ఆయన సలహా, సూచనలతో శ్రీనివాస కల్యాణం కథతో తొలి హరికథాగానం చేశారు. భగవద్గీతను హరికథా రూపంలో చెప్పడం మొదలుపెట్టారు. ఇప్పటి వరకు 10 వేల వేదికలపై హరికథలను వినిపించి రసజ్ఞుల అభినందనలను, నిర్వాహకుల సత్కారాలను పొందారు. రాష్ట్రంలోని దాదాపు అన్ని దేవస్థానాల్లోనూ హరికథాగానం చేశారు. ఆయా సందర్భాలను బట్టి ఆంగ్లంలోనూ వందలాది సార్లు చెప్పారు.

నాటకాలతో మొదలు

బెనర్జీ జీవితం నాటకాలతో మొదలైంది. దాదాపు 200 ప్రదర్శనలిచ్చారు. బుర్రకథలు వేశారు. గాయకుడిగా, పాటల రచయితగా, సంగీత దర్శకుడిగా తనకంటూ ఒక స్థానాన్ని సంపాదించుకున్నారు. 1955లో రావికొండలరావు నిర్వహణలో ఏర్పాటు చేసిన సుకుమార్ ఆర్కెస్ట్రాలోని త్రిమూర్తుల్లో బెనర్జీ ఒకరు. శ్రీకాకుళం సాంస్కృతిక కళావికాసానికి విశేషంగా కృషి చేసిన తిమ్మరాజు శివరావు, ఇప్పిలి జోగారావు, జెవి సోమయాజులు, జెవి రమణమూర్తి, రావికొండలరావు, బండారు చిట్టిబాబు, చింతలపూడి నరసింహులు వంటి ప్రతిభావంతులతో కలిసి పనిచేసే అవకాశం బెనర్జీకి లభించింది. సుకుమార్ ఆర్కెస్ట్రాతో 25 ఏళ్ల అనుబంధం ఉంది. హైస్కూల్ విద్యార్థిగా ఉన్న సమయంలో కీర్తిశేషులు ఘంటశాల శ్రీకాకుళం వచ్చారు. లాడ్జీలో ఉన్న ఘంటశాల వద్దకు వెళ్లే అవకాశం బెనర్జీకి లభించింది. ఆనాడు ఆయన సమక్షంలో మల్లేశ్వరి సినిమాలోని 'ఎన్నాళ్లీ బతుకు పండెనో' అన్న పాటను బెనర్జీ వినిపించారు. పాట బాగుంది.. సంగీతం నేర్చుకోండని ఆనాడు ఘంటశాల సలహా ఇచ్చారు. ఘంటశాల తన కార్యక్రమాలకు తానే వ్యాఖ్యాతగా వ్యవహరించేవారు. 1959-60 కాలంలో ఘంటసాల స్ఫూర్తితోనే బెనర్జీ వ్యాఖ్యాతగా నిలిచారు. సుకుమార్ ఆర్కెస్ట్రాతో ఉన్న కాలంలో దాదాపు 40 వేల ప్రదర్శనలిచ్చారు. ఆ రోజుల్లో ప్రత్యేకమైన ఆడిటోరియం అంతగా లేవు. రోడ్డుపైనే ఎక్కువగా ఉండేవి. నాటకాలతో కళారంగంలోకి వచ్చిన బెనర్జీ ఆనాడు బాగా ప్రాచుర్యంలో ఉన్న కన్యాశుల్కం నాటకంలో వెంకటేశం పాత్రను వేసేవారు. ఆ నాటకంలోనే అగ్నిహోత్ర అవధాన్ల పాత్ర రావికొండలరావు, రామప్ప పంతుల పాత్రను జెవి సోమయాజులు పోషించేవారు. నాటకాల తర్వాత బుర్రకథ చెప్పడంలో బెనర్జీ ప్రావీణ్యత సాధించారు. 'ఆశాదీపాలు' పేరిట 1960-70 మధ్యకాలంలో రాసిన పాటలను పుస్తకరూపంలో తెచ్చారు. చివరికి బెనర్జీకి జర్నలిజంలోనూ ప్రవేశం ఉంది. ఆనాడు రావి కొండలరావు మద్రాసులో సినీరంగ ప్రవేశానికి ముందు 'బంగారు పాప' పేరిట పత్రికను తీసుకొచ్చారు. ఆ పత్రికలో చిన్న పిల్లల కోసం బెనర్జీ డిటెక్టివ్ సీరియల్ శీర్షికను నిర్వహించారు. శ్రీరంగం సాంబశివరావుతో కలిసి 'అంజలి' పత్రికను ప్రారంభించారు. హరికథా భాగవతార్‌గా ఖ్యాతి గడించిన బెనర్జీ ప్రభుత్వ ఆధ్వర్యంలోనూ, రాజాలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలోనూ, మద్రాసులోని భారత్ కల్చరల్ ఇంటిగ్రేషన్ కమిటీ ఆధ్వర్యంలోనూ, అనేక స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలోనూ వందలాది సత్కారాలను, సన్మానాలను బెనర్జీ పొందారు. బెనర్జీ పేరు వినగానే ఎవరికైనా ఆయన బెంగాల్ వాసి అని అనుకునే అవకాశం ఉంది. కానీ, స్వచ్ఛమైన తెలుగువాడు. జాతీయోద్యమ కాలంలో బెనర్జీ తండ్రికి సురేంద్రనాథ్ బెనర్జీని ఎక్కువగా అభిమానించేవారు. అందువల్ల ఆయన పేరును తన కొడుక్కి పెట్టుకున్నారు. దాంతో తెలుగువాడైనా బెంగాలీగా సార్థక నామధేయముంది.


1984లో రాజాలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యాన సత్కారం

సత్తారు భాస్కరరావు

శ్రీకాకుళం.

కవిత్వమ్

దయావర్షం

- మంత్రి కృష్ణ మోహన్

పెళ్ళి [illegible] మీద గంధం విదిలించినట్టు
ఈ వాన
కురిస్తేనేం కురవకుంటేనేం
కాలే పెనంమీద
పాడి నీళ్ళు చిలకరించినట్టు
ఈ వాన కురిస్తేనేం కురవకుంటేనేం–
ఓ నిర్దాక్షిణ్య మేఘమా!
నిలబడు నిలబడు
ఓ కర్కశ అమృత భాండమా!
ఆగు ఆగు
మొగమాటపు మిత్రుడిలా
ఈ పలకరింపు లేంటయ్యా!
పట్టీ పట్టని చుట్టంలా
ఈ పరామర్శలెందుకయ్యా!
నీ రాక కోసం
ఎంత ఆత్రంగా ఎదురుచూస్తున్నాం
మాపై దయావర్షం కురిపిస్తావని
ఈ చెట్లతో చెరువుల్తో
తడిచాలనం చేస్తావని
ఈ సేదగాళ్ల కడగండ్లన్నీ కడిగేస్తావని
ఈ నేల బుగ్గలపై
హరితపు సిగ్గులు పూయిస్తావని
ఎంత ఆత్రంగా ఎదురుచూస్తున్నాం!
నిన్నెపుడైనా
కాళిదాసుకు మల్లే నిలబెట్టి
ఏ ప్రయాణ భారమైనా మోపామా చెప్పు!
ఏ గొంతెమ్మ కోర్కెల జాబితానైనా విప్పామా చెప్పు!
ఈ కరువునేల గుండెల్లో
సింహగర్జన చేసి మా దాహార్తి తీర్చకూడదూ
నీ మెరుపుకళ్ల హుకూం జారీచేసి
పంటల దేహాల్లో ప్రాణమై వెలగకూడదూ
చిన్న చిరునవ్వైనా రాల్చి
ఈ నేలనెర్రల కాల్వలనైనా
పొంగి పొర్లించకూడదూ!
కాసింత దయావర్షం వర్షించకూడదూ!
ఇక్కడ అన్నీ
శుష్క వాగ్దానాలైపోయినై
నల్లమల ప్రాంతాలన్నీ
ఎడారులై పోతున్నై
చిన్నప్పుడు ఉచిత వస్తువులన్నారే
గాలీ నీరూ
అంగడి వస్తువులై కూర్చుంటున్నై
కాసింత దయావర్షం కురిపించకూడదూ!
ఈ ఎండిన బీడుల్లో
కాసిని పూలు పూయించకూడదూ
ఈ తడిలేని గాలుల్లో
కాసిని గొడుగులు ఎగరేయకూడదూ
ఈ మట్టి ప్రమిదల కళ్ళలో
దీపాలు వెల్గించకూడదూ
కాసింత దయావర్షం వర్షించకూడదూ!
కాసింత దయావర్షం కురిపించకూడదూ!

★

చిన్నీలు

(మినీ కవితలు)

-నల్లెల్ల రాజయ్య

వికసిస్తయి
విద్యవలన విలువలు
విరబూస్తయి
రశ్మి వలన కలువలు

పెంచుతుండ్రు
నిత్యావసర ధరలు
ముంచుతుండ్రు
పేదల బతుకులు (పేదప్రజలు)

తీపిగా ఉంటుంది
నోటి పలకరింత
నొప్పిగా మారుతుంది
నొసటి వెక్కిరింత

శ్రమ ఫలితాలను
మింగడమే దొరతనం
దాన్ని అందరికీ
పంచడమే విప్లవం

నిత్యసమస్యల సాధనకు
ఉద్యమాలె శరణ్యం
సాయుధ సహజీవనంకు
ఆలంబనే అరణ్యం

చెట్టు పేరు జెప్పి
కాయలమ్ముటం దోపిడి లక్షణం
ఉద్యమాల నీరుగార్చి
ఊపిర్లు తీయటం రాజ్యలక్షణం.

★

సర్టిఫికెట్ సంపాదించడం ఎలా?

మా నాన్న ప్రభుత్వ ఉద్యోగి. 2001, జులైలో హత్యకు గురయ్యారు. అందులో మా అమ్మ ఎ3. మా అమ్మపై కేసు నమోదైంది. బెయిల్‌పై విడుదలై సెప్టెంబర్ 2002 వరకు కోర్టుకు హాజరైంది. తరువాత నేటి వరకు కోర్టుకు హాజరుకాలేదు. ఎ1, ఎ2 లపై కేసు విచారించి సాక్ష్యాధారాలు లేనందువల్ల కేసు రుజువు కాలేదు. ఇప్పటి వరకు మా అమ్మ ఆచూకీ లేనందున మా నాన్న మరణానంతరం రావాల్సిన పెన్షన్, ఇతర బెనిఫిట్స్ ఇంత వరకు రాలేదు. కేవలం ఉద్యోగం మాత్రం నాకు వచ్చింది. మా చెల్లికి పెళ్లి చేయాలి. పెన్షన్ రూల్స్ ప్రకారం భార్య లేకపోతే వారి పిల్లలకు ఫ్యామిలీ పెన్షన్ వస్తుందని తెలుసుకున్నాను. మా అమ్మ వెళ్లి దాదాపు 7 సంవత్సరాలు కావస్తోంది. నేను మా అమ్మ 'where about not known' సర్టిఫికెట్ ఎలా సంపాదించాలి? ఎలాగు పోలీసులు వెతుకుతున్నందున నేను పోలీస్ స్టేషన్లో ఎఫ్.ఐ.ఆర్ కూడా నమోదు చేయలేదు. కావున తమరు నాపై దయవుంచి తగిన మార్గదర్శకత్వం చేయగలరని సవినయంగా కోరుతున్నాను.

శ్రవణ్ కుమార్, నారాయణపేట.

మీరు మీ అమ్మగారు కన్పించనప్పుడే ఎఫ్.ఐ.ఆర్ బుక్ చేయిస్తే బాగుండేది. అందునా మీ తండ్రిగారి మరణంలో ఆమె ముద్దాయి. కావున మీరు (పెళ్లి కాని పిల్లలు) మాత్రమే వారసులు కాగలరు. పైగా మీ అమ్మ కన్పించకుండా పోయి ఏడు సంవత్సరాలు అవుతుందనేది నిరూపించగల్గితే కోర్టులో 'వేర్ ఎబౌట్ నాట్ నోన్' అంటూ డిక్లరేషన్ దావా వేయవచ్చు. ఆ తరువాత మీరు పెన్షన్‌కు అప్లై చేసుకోవచ్చు.

జి ఎల్ నరసింహారావు,
అడ్వకేట్,
3-4-778 నుండి 780/1,
బి-002, ప్రసాద్ ఎన్‌క్లేవ్,
బర్కత్‌పురా రోడ్,
హైదరాబాద్

కరెంటు తీగలు తొలగించాలంటే...

మా ఇంటి పక్కవాళ్లు వారి కరెంటు తీగలను మా ఇంటి ఆవరణ పైభాగం నుండి ఏర్పాటు చేసుకున్నారు. ఏదైనా ప్రమాదం జరుగుతుందేమోనని చెప్పినా తొలగించకపోగా అసలు పట్టించుకోవడం లేదు. 'మీకేమీ అడ్డం రావడంలేదు కదా' అంటూ నానా దుర్భాషలాడుతున్నారు. ఆ కరెంటు తీగలు తొలగించాలంటే మేము ఎటువంటి చర్యలు తీసుకోవాలి?

శ్రీవన్ కుమార్, మహబూబ్ నగర్.

మీరు ముందుగా విద్యుత్ డిపార్ట్‌మెంట్ వారికి మీ అభ్యంతరం తెలియజేయండి. వారు స్పందించి మీకు ఇబ్బంది లేకుండా చేస్తారు. లేనట్లయితే ఆ పైఅధికార్లకు అర్జీ పెట్టండి. వీటన్నిటికీ తగు రసీదు (ఎక్‌నాలెడ్జ్‌మెంట్) తీసుకోండి. వారు తొలగిస్తారు. అప్పటికీ స్పందన లేనట్లయితే కోర్టును ఆశ్రయించాల్సిందే. మీ దగ్గరలోని సివిల్ కోర్టులో కానీ, హైకోర్టులోకానీ రిట్ పిటిషన్ వేయాల్సి వుంటుంది. అంతదూరం వెళ్లే పరిస్థితి రాకపోవచ్చు.

★





సీరియల్

గని

జరిగినకథ :

దేశ ప్రజల ఆకాంక్షలూ, కార్మికులు నడిపిన ఉద్యమానికీ తలొగ్గిన ప్రభుత్వం, యాజమాన్యం పట్ల తనకున్న మొగ్గను సడలించుకుని ఎట్టకేలకు గనుల్ని జాతీయం చేసింది. ఎన్ని గంటలు పని చేశారు? ఎంత బొగ్గు తవ్వి పోశారు? అని కాకుండా నెలసరి వేతనం నిర్ధారిస్తారని భావించారు. ఆవులో, గొర్రెలో మేపుకుంటూ బడి మొహం చూడలేని తమ పిల్లలు కూడా ఇకపై పాఠశాలకు వెళ్లొచ్చని వారు భావించారు. అయితే ఇదంతా పులిని చూసి నక్క వాత పెట్టుకోవడం లాంటిదేనని వారు త్వరలోనే గుర్తించగలిగారు. యజమాని స్థానంలో ప్రభుత్వ యంత్రాంగం వచ్చింది. రోజువారీ నిర్వహణ మాత్రం యథాపూర్వకంగానే సాగుతోంది. ప్రయివేటు యాజమాన్యం వున్నప్పుడు తమది గుర్తింపు పొందిన కార్మిక సంఘం కాగా ప్రస్తుతం ఆ గుర్తింపు ఏ మాత్రం లేకుండా పోవడం కార్మికులను బాధించింది. ఆ నేపథ్యంలో ఒక సమావేశం జరిగింది. ఆ తర్వాత...

తమిళ మూలం : **కె. చిన్నప్పభారతి**

అనువాదం : **వి. వెంకటేశ్వర**

(ఇరవై ఏడవ భాగం)

కార్మికుల జీవితాల్లోని కష్టనష్టాల గురించి మరోసారి తలుచుకున్నాడు బికాస్. చాలీచాలని సంసారాలు కావడంతో ఒకరి పట్ల మరొకరికి అసంతృప్తి. అసూయ వల్ల ఒకరి బలహీనతల గురించి మరొకరు వదంతులు లేవదీస్తారు. దాంతో వాళ్ళు నివసించే ప్రాంతంలో ఎక్కడో ఒకచోట రోజూ కొట్లాటలు వినోద సాధనాలుగా మారిపోయాయి. అయితే శాశ్వతంగా శత్రువులుగా ఉండడం జరగదు. వేషగాళ్ళు వేషం తీసేయగానే కలిసిపోయినట్టు, కొద్ది రోజుల్లోనే వైరం మాని, పరస్పరం వస్తువులు ఇచ్చిపుచ్చుకోవడాలు మొదలు పెడతారు. ఇలాంటి పరిస్థితుల్లో జీవిస్తోన్న కార్మికుల మనసుల్లో అజ్ఞానంలోంచి పుట్టిన భయాలను పోగొట్టాలి.

కార్మిక సంఘాలు చాలావరకు కొంత గౌరవంగా పనిచేసే దళారీ సంస్థల్లా తయారయ్యాయి. పోరాటం ద్వారా మాత్రమే సమాజ స్వరూపాన్ని మార్చగలమన్న అవగాహన కార్మికులకు కలిగించలేక పోతున్నాయి. కార్మికుల్లోని ఉద్యమ శీలత్వానికి ఊతమివ్వడానికి మారుగా 'రాజీ' ధోరణి అవలంబిస్తున్నాయి. ఇది తాత్వికదృక్పథం లేని నాయకత్వం ఏర్పడినందువల్ల కలిగిన అనర్థం.

బికాస్ చాలాసేపు మౌనంగా ఉండడం చూసి, కార్మికులు కూడా చాలా సేపు నిశ్శబ్దం వహించారు. వాళ్ళ మనోభావాల్ని గ్రహించిన బికాస్ "గనులు ప్రయివేటు యజమానుల అధీనంలో ఉన్నప్పుడు కార్మికుల మధ్య ఉండిన ఐకమత్యం కాస్తా ప్రస్తుతం కొద్దికొద్దిగా కొరవడుతుండడానికి కారణం ఏమిటా అని ఆలోచించాం. కోపగించుకోవడానికి ఏముంది!" మనసులో ఆలోచనా పుష్పం వికసించినట్లు మొగంపై మొలిచిన చెమటను తుడుచుకుంటూ అన్నాడు.

"మీకు కోపం రాలేదేమో గానీ, మాకు మాత్రం కోపం వస్తోంది. అయినా ఎప్పుడో ఒకప్పుడు కోపం రాని ప్రాణి ఏదీ లేదని మా బడిపంతులు తరచూ చెబుతుండేవాడు" అన్నాడో యువకుడు.

చర్చకు అవసరమైన విషయం కార్మికుల దగ్గరే లభించగలదని గ్రహించిన బికాస్ 'కోపానికి అర్థం ఉండాలి, లక్ష్యం ఉండాలి. అలా కాని పక్షంలో కోపం అనర్థదాయకం' అన్నాడు.

చురచుర చూపులతో ఉబ్బిన చెంపలతో, విశాలమైన ఛాతీతో సన్నగా నవ్వుతూ ఓ కార్మికుడు అన్నాడు. "రుద్రేకొద్దీ పాత్ర మెరుగు పడుతుంది. ఉద్యమాలు నిర్వహించని కార్మికసంఘాలు చతికిలబడి పోతాయంటారు. అందువల్ల లోపల్నుంచే మన కార్యకలాపాలకు విఘాతం కల్గించే వాళ్ళను ఉపేక్షించడం తగదు. తన్ని తరిమెయ్యాలి".

"అతడు కాని మాటలు ఏమి చెప్పాడని ఇలా ప్రతిఒక్కరూ చిందులు తొక్కుతున్నారు. సంఘం ఎవడబ్బసొమ్మూ కాదు. అభిప్రాయం చెప్పడానికి హక్కు ఉందా, లేదా?" లేచి నిలబడి చేతులు ఇటూ అటూ ఊపుతూ అన్నాడు మరొకడు. నాలుగు సారా చుక్కలు దానం చేసిన వాడి పట్ల అతడు విశ్వాసపాత్రంగా వ్యవహరిస్తాడని అందరికీ తెలుసు.

అతడి మాటలకు కొందరు కోపగించుకున్నారు. అతడి వంక చూస్తున్న కళ్ళు ఎరుపెక్కాయి. పిడికిళ్లు కొద్దిగా బిగుసుకున్నాయి. మనసుల్లో విసుగూ, అసహనం సుళ్లు తిరిగాయి.

ఒక కార్మికుడు ఉద్రేకంతో ఊగిపోతూ "దొంగనాయాల! నువ్వు ప్రాణాలతో ఉంటే, మా అందరి నోట్లోనూ మట్టే...." అంటూ అతడి కేసి దూకాడు. దాపుల ఉన్న దిలీప్ పాశ్వాన్ అతణ్ని ఆపి, "ఒకరిని చంపితే సమస్య తీరిపోతుందా? పైపెచ్చు సమస్య అతడు సృష్టించింది కూడా కాదు. అందులో ప్రభుత్వ ప్రమేయం ఉంది" అని గట్టిగా చెప్పాడు. మంత్రజాలం చల్లబడిన బలి పశువులా జలదరిస్తూ.

దిగ్భ్రాంతికి లోనుకాకుండా సాధారణ విషయాన్ని ప్రస్తావిస్తున్నట్టు తన పథకాన్ని వెల్లడించాడు బికాస్. "మన కోపమల్లా సమస్య పట్లేగానీ, వ్యక్తుల పట్ల కాదు కదా! దీన్ని ఎందుకు మనం అర్థం చేసుకోలేకపోతున్నాం" అంటూ క్షణం ఆగి, మళ్ళీ కొనసాగించాడు.

"కోడి గుడ్డును పొదిగినంత జాగ్రత్తగా ప్రతివ్యక్తీ తనలోని క్రోధాగ్నిని కాపాడుకోవాలి. అతణ్ని కర్తవ్యోన్ముఖుణ్ణి చేసే శక్తి దానికి మాత్రమే ఉంది. ఇతరుల్లోనూ అది చైతన్యం కలిగిస్తుంది. అయితే మంచి చెడ్డలను ఎంచిచూసే వివేకం ఉండాలి, ఇది చాలా ముఖ్యం. మిన్నకుండిపోవడం బానిసత్వంలోకి

దారితీస్తుంది. సమాజ శ్రేయస్సుకు దోహదకారికాదు. అది వ్యక్తినీ ఎదగనివ్వదు, ఇతరులకూ ఉపకరించదు. నిష్క్రియా పరత్వం వ్యక్తినీ, సమాజాన్నీ క్షయరోగంలా క్రమంగా మింగేస్తుంది.

బికాస్ అనేక సందేహాలను నివృత్తి చేశాడు. వితండవాదాన్ని సమర్ధవంతంగా ఎదుర్కొన్నాడు. తన అభిప్రాయాలను స్పష్టంగానూ, బలంగానూ, తర్కసంగతంగానూ తెలియజెప్పాడు.

ఏ లక్ష్యంతో సమావేశం ఏర్పాటు చేశారో ఆ లక్ష్యానికి అనుగుణంగా బికాస్ ప్రతిపాదించిన తీర్మానాన్ని సమావేశం ఏకగ్రీవంగా అమోదించింది. చట్టసమ్మతంగా కార్మికుల కోసం క్వార్టర్ల నిర్మాణం, పాఠశాల, ఆస్పత్రి, మంచినీటి సదుపాయం. వేతన సవరణ, బోనస్ వంటి హక్కులు సాధించడం కోసం ప్రభుత్వం మీద వత్తిడి తెచ్చేలా దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో తాము కూడా పాల్గొనాల్నది ఈ తీర్మానం.

ప్రజలు ఎన్ని సమస్యలతో సతమత మవుతున్నారు వీళ్ళ జీవితాలు నిత్యావసర వస్తువులకు కూడా నోచుకోకుండా అధ్వాన్నంగా తయారవుతుంటే, దోపిడీవర్గం వీళ్ళ ఒంటి మీద గోచీ కూడా మిగలకుండా నిలువునా దోచెయ్యాలని చూస్తోంది. జీవితాన్నే కోల్పోతున్న స్థితిలో కూడా మట్టి పురుగుల్లా ఏదో విధంగా నెట్టుకు రావాలని ప్రయత్నిస్తారు. అర్ధాకలితోనైనా బతుకుబండిని లాక్కెళ్ళగలిగితే చాలని భావిస్తారు. అయితే కొందరి జీవితాలు మరింత విలాసవంతం కావడం కోసం తమ జీవితాలు బలైపోతున్నాయన్న వాస్తవాన్ని గుర్తించడం లేదు.

తాత్విక చింతన లేని వ్యక్తి ఉద్యమకారుడిగా రూపొందలేడట కదా! ఆకలిపై పోరాటం సాగించలేడట కదా! మానవ హక్కులను కాలరాయడంలో ఆకలి, పేదరికాలకు దీటుగా మరే ఆయుధమూ లేదట కదా! ఆకలిని జయించడానికి సైద్ధాంతిక బలం పునాదిగా నిర్మించబడిన బృహత్ సంస్థ ఎంతైనా అవసరమట కదా! మనం ఇప్పటికే ఈ దిశగా అడుగులు వేసినప్పటికీ, శక్తి యుక్తులను పూర్తిగా కేంద్రీకరించలేదు. మనం అంకితభావంతో పనిచేయకుండా, అమాయక ప్రజలను తప్పుపట్టడం భావ్యమా? వేలవేల సంవత్సరాలుగా దోపిడీకి గురవుతోన్న ప్రజలు దొరికిన దాంతో తృప్తి పడడం అలవరచుకున్నారు. ఉత్పత్తి చేసేది తామే అయినా, దేవుడు తమకు ఏమి ఇస్తాడో దాన్ని స్వీకరించి తృప్తి పడడమే ధర్మమనుకుంటారు.

అవినీతి పరులైన నేతలు, అధికారులు ఏం చేస్తున్నారు? తమ అధికారాలన్నీ దుర్వినియోగం చేసి. వీలైనంత మేరకు సంపద కూడబెడుతున్నారు. కార్మికుల ఒంట్లోని శక్తినంతా పీల్చి పిప్పి చేస్తున్నారు.

కార్మికులకూ. కాసులకూ చుక్కెదురు కాబోలు! సకల సంపత్తినీ సృజించేవి వారికి చేతులే! బంగారమూ, భోషాణమూ తమ సృష్టికర్తలను అంటరానివాళ్ళుగా పరిగణిస్తాయి. కనీసావసరాలు కూడా కొరవడి సందులలో పందులవలె బతుకీడుస్తున్నారు. ఆకలి గొన్న ముసలి కుక్కలా వాళ్ళ చూపుల్లో ఎప్పుడూ కొంత నిరాశా. కొంత విరక్తీ!

కడుపులో చల్ల కదలకుండా రాజభోగం అనుభవిస్తోన్న అదృష్టవంతులు, 'మీరు గతజన్మలో చేసిన పాపాన్నే ఇప్పుడు అనుభవిస్తున్నారు' అంటూ ఊదరగొడతారు. ఎవరెవరో స్వాముల్ని పిలిపించి 'నిష్కామకర్మ' గురించి ప్రసంగాలు ఇప్పిస్తారు. ఎప్పుడు ఎవరికి ఏమి ఇవ్వాలో ఈశ్వరుడికి తెలుసంటారు. కుందేలును ఉచ్చుకేసి తరిమిన చందంగా అమాయకుల్ని మౌఢ్యంలోకి నెట్టేస్తారు.

తమ డిమాండ్లను సాధించుకోవడం కోసం సమ్మె కట్టడం అన్నది సర్కస్ విన్యాసం కాదు కదా! జీవించే హక్కు కోసం చేసే పోరాటం. కూడూ, గూడూ, గుడ్డ కోసం చేసే పోరాటం. భోగంలో భాగం అడగడం లేదు. కాయకష్టానికి అర్థం ఉండాలన్న ఆరాటం.

గనిలో పనిచేసే కార్మికుల జీవితాల్లో ఆస్వాదించడానికి ఏముంది? భూమిలోపలి గుహల్లోనే వీళ్ళ జీవితాల్లో అధికభాగం గడిచిపోతుంది. రుచిలేని ఎండు రొట్టె ముక్కలు. కారం పూసినట్టు సహజ వర్ణం కోల్పోయిన దేహాలు. పందిపిల్లల్లా వీళ్ళ చుట్టూ తారాడే పిల్లాజెల్లా. ఆశలూ, ఆకాంక్షలూ లేకుండా బలికేయడానికి కట్టడి చేయబడిన జన్మాలు.

తమ దుఃఖానికి పరిష్కారం కనిపించని తరుణంలో, ఏ గత్యంతరమూ కానరాని పరిస్థితుల్లో తమకొక ఊరటగా, ఆసటగా దైవాల్ని ఆశ్రయిస్తారు బీదవాళ్ళు.

దైనందిన జీవితంలో ఎంత దుఃఖం ఉన్నా కొమ్మల్ని పట్టుకొని వేలాడే కోతుల్లా, ఆశను పట్టుకొని వేలాడుతూనే ఉంటారు. మృత్యువు మాత్రమే తమను దుఃఖం నుంచి విముక్తం చేస్తుందని భావించి జీవిత కాలమంతా అణిగి మణిగి ఉంటారు. చిట్టచివరి దుఃఖపు బొట్టును కూడా తాగాలనే ఆశ పడతారు. మృత్యువుముఖంలో నిలిచిన మనిషికూడా మరి కాసేపు బతకాలనే ఆశిస్తాడు కదా! సమస్త దు:ఖాలను మరుగునపరిచి ప్రతి మనిషిని జీవింపజేసేది ఆశే!

పాలక వర్గానికి జాతీయ సంపద గురించిన చింతన లేదు. శ్రమైకజీవుల్ని కాల్చుకు తినడం బాగా తెలుసు. వాళ్ళ బాగోగుల పట్ల ధ్యాస లేదు. పెట్టుబడి దారీ వర్గానికి కొమ్ముకాయడం, వాళ్ళ శ్రేయస్సు కోసం పాటుపడడం, ప్రజాధనాన్ని కొల్లగొట్టడం, నెపాన్ని కార్మికుల మీదికినెట్టడం, కర్మాగారాల్ని మూయించడం అన్న ధ్యాసే. ఇలా ఒకదాని కొకటి పొంతన లేని అనేక ఆలోచనలు మనః తటాకాన్ని కల్లోల పరుస్తుండగా నిద్రలోకి జారుకొన్నాడు బికాస్...

❑❑❑

తూర్పారపడుతున్నప్పుడు రాలే ధాన్యపు గింజల్లా చిన్నవీ, పెద్దవీ చినుకులు నేలను ముద్దాడుతున్నాయి. వీధిలో ఆడుకుంటున్న పిల్లలు రెండు చేతుల్ని తలమీద గొడుగులా చేర్చి పరిగెత్తుకుంటూ వచ్చారు. వర్షాగమనంతో పులకించి ఎనుములు వెనుకవైపు కాళ్ళను పైకెత్తి, తలను నేలకేసి వంచి కేరింతలు కొడుతున్నాయి. కోళ్ళు పిల్లల్ని రెక్కల చాటున పొదువుకుంటున్నాయి. ఆడవాళ్ళు మెడచుట్టూ పైట కప్పుకొని, వానలో బొగ్గు తడిసిపోకుండా జాగ్రత్త పడుతున్నారు. కోపంతో రగిలిన మట్టి, సరికొత్త వాసనేస్తోంది.

వర్షం ఆగింది. కన్నీళ్ళాగినట్లు కరిగిపోయాయి కరిమబ్బులు. దారి పొడుగునా నీటి చెలమలే. మనుషులూ, పశువులూ నడిచి వెళ్తుండడంతో నేలంతా చిదరగా తయారైంది.

పొద్దుటి షిఫ్టు ముగియడంతో బికాస్ కార్మిక సంఘం కార్యాలయానికి చేరుకున్నాడు. సమ్మెకు ఏర్పాట్లు చేయాలి. సమ్మె చివరకు ఎలా పరిణమిస్తుందో తెలియదు. ప్రభుత్వం వత్తిడి తీవ్రతరం చేసింది. ప్రజల ఆకాంక్షల్ని నిర్ద్వంద్వంగా తోసిపుచ్చింది. ఉద్యమాలను అణచివేసేందుకు ఎలాంటి చట్టాన్నయినా ప్రయోగించడానికి సిద్ధంగా ఉన్నట్టు కనిపిస్తోంది.

ఒకవేళ ప్రభుత్వం కఠినవైఖరి అవలంబిస్తే, కార్మికుల మనసుల్లో అలజడి మొదలవుతుంది. దాన్ని ఆసరా చేసుకొని ఉద్యమ ఐక్యతను దెబ్బతీయడానికి కొందరు ప్రయత్నించవచ్చు. ఇలాంటి అవాంతరాలను అధిగమించాల్సి ఉంటుంది. గెలుపోటములు ప్రధానం కాదు, వర్గ స్పృహ బలంగా వేళ్ళూనుకోవడమే ముఖ్యం. అది బలపడినప్పుడే సమాజంలో మార్పు సుసాధ్యమవుతుంది. బికాస్ మనసులో అనేక భావాలు మెదిలాయి.

యాజమాన్యం అడుగులకు మడుగులొత్తే ఓ కార్మిక సంఘానికి అధ్యక్షుడైన మనోజ్ కుమార్ లోపల ప్రవేశించాడు. చెంపకు చేతులానించుకొని కూచున్న బికాస్ అతడి రాకను గమనించలేదు. ఉలుకూ పలుకూ లేకుండా కూచున్న బికాస్‌ను చూసి 'ఏం బికాస్, ఏదో ఆలోచిస్తున్నట్టున్నావ్' అన్నాడు మనోజ్.

"మనం తలపెట్టిన సమ్మె గురించి ఆలోచిస్తున్నాను" అన్నాడు బికాస్. తన ఆలోచనను దాచిపెట్టుకోలేదు గానీ, చెప్పడానికి మాత్రం కొంత తటపటాయించాడు.

కార్మిక సంఘాలు ఉమ్మడిగా తీసుకున్న నిర్ణయానికి మనోజ్ కట్టుబడినా, అతడి మనోభావాలు పరోక్ష రూపంలో తెలిసిపోతూనే ఉన్నాయి. "మూడిందంటే ఎంతటి మహావీరుడైనా మరణించక తప్పదు. వీరత్వం అతణ్ని కాపాడలేదు" అన్నాడు.

ఆ మాట వినగానే, అతడి గురించి మామూలుగా తన మదిలో మెదిలే భావాలతో పాటు గట్టినమ్మకం కూడా కలగడం గుర్తించాడు బికాస్. "నువ్వు చెప్పేది సరైందే అయితే అది తెలిసి కూడా, మన కనీస అవసరాలను తీర్చడానికి కూడా వాళ్ళెందుకు నిరాకరిస్తున్నారు?" అన్నాడు.

(ఇంకావుంది)

తెలుసా!

రాళ్ళు తినే ఏనుగులు

ఏనుగులేంటి రాళ్ళను తినడమేంటి? అని మనకు అనిపించవచ్చు గానీ అది నిజమేనని శాస్త్రజ్ఞులు ఢంకా బజాయించి మరీ చెబుతున్నారు. లండన్ నేచురల్ హిస్టరీ మ్యూజియానికి చెందిన రాబర్ట్ బొవెల్ ఆఫ్రికా ఖండంలోని కెన్యా ఉగండాల మధ్య వుండే మౌంట్ ఎల్గాన్ ప్రాంతంలో సంచరించే ఏనుగులపై పరిశోధనలు చేస్తున్నారు. ఈ ఏనుగులు తాము నివసిస్తున్న మైదానాలలో నుండి మౌంట్ ఎల్గాన్ పైకి సుమారు 3 వేల అడుగుల వరకు ఎత్తువరకు ఎక్కి అక్కడ ఉండే రాళ్ళను తిని మరలా కిందకు దిగుతాయి. అక్కడ ఏనుగులు భుజిస్తున్న రాళ్ళను పరిశీలించగా అవి 'జియోలైట్' అనే ఖనిజ సహిత శిలలని తేలింది. బొవెల్ ఏనుగులు సాధారణంగా తినే ఆహారంలో సోడియం, కాల్షియం లవణాలు తక్కువగా ఉన్నాయని ఈ రాళ్ళను తినడం ద్వారా వాటిని సమకూర్చుకుంటాయని పరిశోధకులు అభిప్రాయపడుతున్నారు.





ఇసుక చేసే విచిత్ర శబ్దాలు

ప్రపంచవ్యాప్తంగా ఎడారుల్లోనూ, సముద్రపు ఒడ్డులలోనూ అపారమైన ఇసుక వుంది. ఇసుకలో మనం నడుస్తున్నప్పుడు కొన్ని విచిత్రమైన శబ్దాలు వస్తుంటాయి. ఇవేంటనేది శతాబ్దాలుగా శాస్త్రజ్ఞులకు అంతుపట్టకుండానే వుంది. ఎక్కువచోట్ల ఇసుకచేసే సంగీతపరమైన శబ్దాలను పక్కనుంచితే కొన్ని ప్రాంతాల్లో పక్షులు కిచకిచలాడే ధ్వని, మరికొన్ని చోట్ల గుసగుసల ధ్వని, ఇంకొన్నిచోట్ల గర్జనల ధ్వనులు విన్పిస్తుండడాన్ని గుర్తించారు. అయితే వీటన్నింటికీ భిన్నంగా హవాయి ద్వీపాలలో కొలైవద్దగల బీచ్‌లోని ఇసుకలో మనుషులు నడుస్తుంటే కుక్కలు మొరుగుతున్న శబ్దాలు వినవస్తున్నాయట.

గదులు లేని కోట

జైపూర్‌లోని హవామహల్ అందమైన కోటలా కన్పిస్తుంది. మనం దాని ముందు నుండి చూస్తేనే అది కోటలా కనిపిస్తుంది. దాని వెనకవైపుకు వెళ్తే అది కోట కాదనీ, దానిలో గదులు లేవనీ తెలుస్తుంది. ఆ నిర్మాణంలో పైఅంతస్తులకు పోవడానికి దారి మాత్రమే వుంటుంది. దీనిని 200 సంవత్సరాల క్రితం మహారాజా సవాయ్ ప్రతాప్‌సింగ్ నిర్మించాడు. రాజస్థాన్‌లోని స్త్రీలు వీధులగుండా సాగే ప్రదర్శనలు, సైనిక కవాతులు చూడడానికి అనువుగా దీనిని నిర్మించారు. ఆనాడు పరదా పద్ధతి బాల్కనీలు వున్నాయి.





అసాధారణ ఎత్తులో ఎగిరే పాము

క్రిసోపేలియా ఆర్నేటా జాతికి చెందిన గోల్డెన్ ట్రీ స్నేక్ ఎత్తు నుండి జారుతూ, గాలిలో తేలినట్లు ఎగరగలిగే సామర్థ్యం కలిగి వుంటుంది. ఒక సందర్భంలో ఈ రకమైన పాము 50 మీటర్ల ఎత్తు నుండి అంటే దాదాపు 164 అడుగుల ఎత్తు నుండి జారుతూ దిగిన సంఘటనను నమోదు చేశారు. దీన్ని చూస్తున్న వారి ఛాతీ ఎత్తులో నీటిలో ఈదుతున్నట్లుగా జారుతూ కదలిపోయింది. అంతేకాదు దాని శరీరం ఎటూ వాలకుండా నిటారుగా తిన్నగా ఉండడాన్ని వారు గమనించారు. ఇవి సాధరణంగా అండమాన్ దీవులలోని నైరుతీ, ఈశాన్యప్రాంతపు కొండప్రాంత అడవులలో ఎక్కువగా కన్పిస్తాయి. ఇవి చాలా వేగంగా దాడిచేసి తొండలు మొదలైన వాటిని పట్టుకుని తినేస్తాయి. చెట్లమీద, ఇళ్ళ పైకప్పుల మీద ఇవి చాలా సులభంగా, చురుకుగా సంచరిస్తాయి. మనదేశంలో ఇవి సాధారణంగా పశ్చిమబెంగాల్‌లో కన్పిస్తుంటాయి.

సినిమా కబుర్లు

వారసురాలు వస్తోంది

తెలుగు తెరపై మరో వారసురాలు దర్శనమివ్వబోతోంది. ఈమెవరబ్బా అని తెగ ఆలోచిస్తున్నారా? ఎవరో కాదండీ! ప్రముఖ తెలుగు సినీ దర్శకులు వి.మధుసూదన్‌రావు మనవరాలే. అదేనండీ 'గుడిగంటలు, రక్తసంబంధం, మనుషులు మారాలి' వంటి పలు సందేశాత్మక చిత్రాలను తెలుగు ప్రేక్షకుల ముందు ఆవిష్కరించిన దర్శకుడాయన. సరే పాయింట్‌కొచ్చేస్తే... ఈ వారసురాలి పేరు నీలిమ. ఇప్పటికే తమిళంలో రెండు సినిమాలు చేసింది. తెలుగులోనూ ఒక సినిమా చేసింది. అదే 'మా నాన్న చిరంజీవి'. ఈ సినిమా ద్వారా జగపతిబాబు జంటగా కనిపించనుంది. అందులో ఆమె డబ్బుపిచ్చి ఉన్న ఒక సాధారణ గృహిణిగా నటించింది. ఈ పాత్రకు స్వార్థం పాలు కూసింత ఎక్కువే. కొద్దిగా అతిశయోక్తిగా ఉంటుంది. కాని ఇది నిజజీవితానికి దగ్గరగా ఉంటుంది. 'డబ్బు కావాలని కోరుకోవడంలో తప్పు లేదు. నగరంలో ఖరీదైన జీవితం గడపాలనుకుంటుందా అమ్మాయి' అని తను చేసిన పాత్ర స్వభావం గురించి చెప్తుంది నీలిమ. అయితే సౌందర్యలా తనకంటూ ఒక మంచి పేరు తెచ్చుకోవాలన్నది ఆమె కోరిక. నీలిమ నటి కావడం ఆమె తల్లిదండ్రులకు ఇష్టం లేదు. తాను ఈ విషయం ఇంట్లో చెప్పినప్పుడు వాళ్లు చాలా బాధపడ్డారు. ముఖ్యంగా ఆమె తండ్రికి... తన పిల్లలిద్దరూ బాగా చదువుకుని జీవితంలో స్థిరపడాలని కోరిక. ఆ ప్రకారమే నీలిమ యుఎస్ వెళ్లి గణితంలో డిగ్రీ పూర్తి చేసింది. కొంతకాలం అక్కడే పనిచేసింది. ఆరునెలల తర్వాత స్వస్థలానికి తిరిగొచ్చేసింది. 'అనామకంగా వుండిపోవడం నాకిష్టం లేదు. మంచి పేరు తెచ్చుకోవాలని కోరిక. దాని కోసం కృషి చేస్తున్నాను. సినిమా మనల్ని పోషిస్తోందన్న తాతయ్య మాట నాకు గుర్తుంది. అసలు ఇది మా కుటుంబంలోనే ఉందనుకుంటా. నేను అమెరికా నుంచి తిరిగి వచ్చినప్పుడు... సరే ఈ సర్టిఫికెట్ తీసుకుని నన్ను నటిని కానివ్వండని అడిగా. గణితం నాకు చాలా లాజిక్ నేర్పించింది. దీనితో నేను పరిస్థితులను ఎదుర్కోగలను' అంటోంది నీలిమ ఆత్మస్థైర్యంతో.

మరి తన సినిమా కుటుంబం ఆమె లక్ష్య సాధనకు సాయం చేసిందా? అంటే లేదనే అనుకోవాలి. సాధారణంగా వారసులు తెరంగేట్రం చేస్తున్నారంటే విపరీతమైన ఆర్భాటం కన్పిస్తుంది. కానీ అవేమీ ఆమె కుటుంబానికిష్టంలేదు. దాంతో సాదాసీదాగా తన ప్రయత్నాలేవో తను చేసుకోవాల్సి వచ్చింది. తన పక్కింటి రమ్యకృష్ణ సాయంతో రెండు తమిళ సినిమాల్లో అవకాశాలు సంపాదించుకుంది. ఇక వ్యక్తిగత విషయాలకొస్తే... నీలిమ ఎప్పుడూ నవ్వుతూ ఉంటుంది. కష్టపెట్టే విషయాలను త్వరగా మర్చిపోతుంది. అయితే మంచి భోజన ప్రియురాలు. అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనంలో ఏమున్నాయా? అనే ధ్యాసే ఎక్కువ. షూటింగ్ లేని సమయాల్లో జిమ్‌కి వెళ్లడం, పుస్తకాలు చదవడం, నిద్రపోవడం, పార్లర్‌కు వెళ్లి ఫేషియల్ చేయించుకోవడం ఆమె అలవాట్లు. మరి ఆమె ఫిట్‌నెస్‌కి కారణమేంటంటే తిండి విషయంలో చాలా జాగ్రత్తగా ఉంటానంటోంది. పండ్లు, నీళ్లు ఎక్కువగా తీసుకుంటుంది.

అలరించనున్న అనన్య

అమాయకత్వం, సహజ ప్రకాశత్వం కలబోసిన నటి అనన్య. మలయాళం నూతన నటి అయిన ఈమె తెలుగు తెరమీదా కనిపించబోతోంది. అటు చదువులోనూ, ఇటు సినిమాల్లోనూ తన కెరీర్‌ను నిలదొక్కుకుంటోంది. బి.ఎ చివరి సంవత్సరం చదువుతుండగానే తనకు సినిమాల పట్ల ఆసక్తి ఉండేది. మలయాళం సినిమాల్లో నటించడం ఇష్టమైనప్పటికీ, దర్శకురాలు కావాలనేది ఆమె కోరిక. రియాలిటీ షోల నుంచి ఈమె సినిమా జీవితం ప్రారంభమైంది. తమిళంలో విజయవంతమైన 'నాదోడిగల్' చిత్రంలో ఓ ముఖ్యమైన పాత్ర చేసింది. ఆ తమిళ చిత్రాన్నే తెలుగులో తాజాగా రవితేజ, నరేష్, శివబాలాజీ కాంబినేషన్‌లో 'శంభో శివ శంభో'గా తీస్తున్నారు. దీంట్లో అనన్య చేసిన పాత్రను ప్రియమణి చేయనుంది. అనన్య మలయాళంలో ఇప్పటివరకూ మూడు సినిమాలు చేసింది. కృష్ణుడు హీరోగా నటిస్తున్న 'అమాయకుడు' తెలుగులో ఆమె తొలి చిత్రం. దీంట్లో కుటుంబ సమస్యలతో సతమతమయ్యే ఇంజనీరింగ్ మెరిట్ విద్యార్థిని దివ్యగా ఆమె కనిపించబోతోంది.

ఆర్థిక, సామాజిక ప్రగతి దిశగా...

షెడ్యూల్డు కులాల కుటుంబాలు

బతుకు సమరంలో అలుపెరుగని పోరాటం వారికి జీవితం నేర్పిన విద్య. కష్టపడి ఏ పని చేయటానికైనా వెనుకాడని తత్వం వారి సొంతం. అయినా సామాజిక పరిణామదశలో అణగారిన వర్గాలుగానే మిగిలిపోయారు వారు. వారే దళితులు! సామర్థ్యం ఉన్నా, చేయూత కోసం మరొకరిపై ఇన్నాళ్ళూ ఆధారపడిన దళితులు ఇప్పుడిప్పుడే స్వంతంగా, స్వతంత్రంగా నిలదొక్కుకుంటున్నారు. దివంగత ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చిన మరుక్షణం నుంచి అంబేద్కర్ ఆకాంక్షలను నెరవేర్చే స్ఫూర్తితో దళిత అభ్యున్నతి కోసం గణనీయమైన కృషి చేశారు. ఆ కృషి ఫలించి నేడు ఎస్.సి.లలో సామాజిక, ఆర్థిక ఎదుగుదల సుస్పష్టంగా కనబడుతోంది. ఇది కీ॥శే॥ వై.యస్. రాజశేఖర రెడ్డి సమ సమాజ దృక్పథానికి దర్పణం.

ప్రతి సంక్షేమ, అభివృద్ధి పథకంలోనూ ఎస్సీలకు ప్రాధాన్యత కల్పిస్తూ వారు సమాజంలో ఒక విశిష్టస్థానం సంపాదించేందుకు అన్నివిధాలా చేయూతనిస్తోంది ప్రభుత్వం. బడ్జెట్‌లో నిధులను కేటాయించడమే కాదు వాటిని అనుకున్న ప్రయోజనాలను సాధించే దిశగా వినియోగపరుస్తూ ఎంచుకున్న లక్ష్యాలను, అంచనాలను మించి ఫలితాలను రాబట్టడంలో వై.యస్.రాజశేఖరరెడ్డి సఫలీకృతులయ్యారు. షెడ్యులు కులాల అభివృద్ధి, సంక్షేమం కోసం 2009-10 ఆర్థిక సంవత్సరంలో ఎస్సీ కార్పొరేషన్‌కు రూ.386.23 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. గత బడ్జెట్ కేటాయింపుల కంటే ఇది దాదాపు రూ.49 కోట్లు

అధికం. షెడ్యూల్డు కులాల సామాజికాభివృద్ధి కోసం ఈ కార్పొరేషన్ ద్వారా గత ఏడాది 1,48,405 మందికి ప్రయోజనం చేకూర్చే ప్రణాళికలను రూ.337.22 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన ప్రభుత్వం, లక్ష్యానికి మించి రూ.376.57 కోట్ల వ్యయంతో రాష్ట్ర వ్యాప్తంగా 2,54,357 మంది ఎస్.సి.లకు పలు కార్యక్రమాల ద్వారా లబ్ది చేకూర్చింది. ఎస్సీలను అభివృద్ధిపరచడంలో ప్రభుత్వానికున్న చిత్తశుద్ధికి, పాలనా సామర్థ్యానికి ఇది నిదర్శనం. ఈ సంవత్సరం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 2,40,194 మందికి ప్రయోజనం కలిగించే 2009-10 యాక్షన్ ప్లాన్‌ను రాష్ట్ర ప్రభుత్వం రూపొందించింది.

ఎస్సీలు తమ భూములను అభివృద్ధి చేసుకునేందుకు లేదా స్వయం ఉపాధి కల్పించుకునేందుకు బోరుబావుల త్రవ్వకం, వ్యవసాయపంపుసెట్ల ఏర్పాటు, తోటల పెంపకం, పశువుల పెంపకం వంటివి ఏవైనా చేపడితే యూనిట్‌కయ్యే ఖర్చులో 50% లేదా 30 వేల రూపాయల వరకు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తోంది. గత ఏడాది రూ.123.47 కోట్లతో మొత్తం 24,112 యూనిట్లను ఎస్.సి.లు ఏర్పాటు చేసుకోగా రూ.46.28 కోట్లను ప్రభుత్వం సబ్సిడీగా అందించింది. అలాగే ఎస్.సి.లను వ్యవసాయరంగంలో ప్రోత్సహించేందుకు రూ.71.37 కోట్లతో 4,411 వ్యవసాయ పంపుసెట్లను ప్రభుత్వం మంజూరు చేసింది. ఆంధ్రప్రదేశ్ జనాభాలో షెడ్యూల్డు కులాలవారు 16.2 శాతంగా ఉన్నారు కాబట్టి, రాష్ట్ర బడ్జెట్‌లో కూడా 16.2% నిధులను వారి సంక్షేమానికి కేటాయించాలని కేంద్ర ప్లానింగ్ కమిషన్ మార్గదర్శకాలు సూచిస్తున్నాయి. అలా కేటాయించిన నిధులు మొత్తం వారి ప్రయోజనాలకే ఉపయోగపడేందుకు ఉపప్రణాళికలను కూడా రూపొందించాలి. బడ్జెట్‌లో వ్యయం కాకుండా మిగిలిపోయిన నిధులను ఈ ప్రణాళికల ద్వారా ఉపయోగించి ఎస్.సి.లను అభివృద్ధిపరచాలి. ఎస్.సి.ల అభ్యున్నతికి వివిధ శాఖల ద్వారా వ్యయం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.815 కోట్లతో ఉపప్రణాళికలను రూపొందించింది.

> **"కేంద్ర ప్రణాళికా సంఘం సూచనల ప్రకారం షెడ్యూల్డు కులాలకు 16.2% బడ్జెట్‌ను కేటాయించినా ఆ నిధుల్ని ఎంత మేరకు, ఏ రకంగా ఖర్చు చేస్తున్నారన్న దాని మీదే ఎస్సీల అసలు ప్రగతి ఆధారపడి ఉంది. గత ప్రభుత్వాలకు భిన్నంగా ఈ ప్రభుత్వం తన వైవిధ్యాన్ని చాటుకున్నది ఇక్కడే. సంక్షేమానికి ఇవ్వాల్సినంత ప్రాధాన్యత ఇస్తూనే సామాజిక ఉన్నతికి, ఆర్థిక ప్రగతికి అవసరమైన అంశాలపై దృష్టి సారించినందుకే ఎస్సీలలో ఇంతటి అభివృద్ధి కనబడుతోంది."**

క్రెడిట్ గ్యారంటీ ట్రస్ట్:

- షెడ్యూల్డు కులాల వారిని పరిశ్రమలు పెట్టుకునేలా ప్రోత్సహించి వారి సామాజిక, ఆర్థికస్థాయిని పెంపొందించేందుకు వీలుగా ఎస్.సి. పారిశ్రామికవేత్తల రుణాలకు పూచీకత్తునిచ్చే నిమిత్తం రూ.250 కోట్లతో క్రెడిట్ గ్యారంటీ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. దీనికితోడు పరిశ్రమస్థాపనలో యూనిట్‌కయ్యే వ్యయంలో మహిళలకైతే 40%, పురుషులకైతే 35% నిధులకు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుంది. మొత్తం యూనిట్ వ్యయంలో 25% లబ్దిదారు సమకూర్చుకోవాలి. సబ్సిడీపోను మిగిలిన పెట్టుబడిలో 75% రుణాలను ఎ.పి.ఎస్.ఎఫ్.సి., బ్యాంకులు సమకూరుస్తాయి. వీటికి పావలావడ్డీ వర్తిస్తుంది.

ఈ రుణాలకు ట్రస్ట్ పూచీకత్తునిస్తుంది. మిగిలిన 25% నిధులను బ్యాంకులు వాటి స్వయం నిర్ణయంపై రుణాలుగా అందిస్తాయి.

ఎస్.సి.లకు రుణమాఫీ:

గత ఏడాది లక్షలోపు రుణాలున్న 17,80,842 లక్షల మంది ఎస్.సి.లకు రూ.1176.82 కోట్ల మేరకు రుణాలను మాఫీ చేసింది ప్రభుత్వం. లక్ష రూపాయల పైబడిన రుణగ్రహీతలను కూడా వన్‌టైం సెటిల్‌మెంట్ ద్వారా కార్పొరేషన్ రుణ విముక్తుల్ని చేసింది. అంతేగాక పలు సంక్షేమ సంస్థల ద్వారా లక్ష రూపాయల పైచిలుకు రుణాలున్న వారు ఆర్నెల్లలోపు ఒకేసారి రుణం చెల్లించే పక్షంలో వారికి లక్ష రూపాయల రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది.

> **తనకంటూ కొంత స్థిరాస్తి ఉండటం అనేది ఎవరికైనా కొంత మనోధైర్యాన్ని ఇస్తుంది. సమాజంలోని ఆర్థిక అసమానతలను రూపుమాపేందుకు ఇళ్ళు, ఇళ్ళస్థలాలు, భూములను పంపిణీ చేస్తూ పేదలకు సామాజిక భద్రతను ఇస్తోంది ప్రభుత్వం. ఈ కేటాయింపుల్లోనూ సామాజికంగా వెనుకబడిన ఎస్సీలకు మరిన్ని సౌలభ్యాలను అందజేస్తోంది.**

విద్య:

షెడ్యూల్డు కులాల సామాజిక అభివృద్ధికి, సామాజిక భద్రతకు ప్రయోజనం కలిగేలా వారిని విద్యారంగంలో ప్రోత్సహించేందుకు విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లను ఇస్తోంది మన ప్రభుత్వం. దీని ద్వారా రాష్ట్రంలో దాదాపు 5,56,000 మంది ఎస్.సి. విద్యార్థులు లబ్ధిపొందుతున్నారు.

ఇందిరమ్మ ఇళ్ళు:

రాష్ట్రంలోని ప్రతిపేదకూ సొంత ఇంటిని నిర్మించి ఇచ్చే కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ళను నిర్మిస్తోంది ప్రభుత్వం. ఇందులోనూ షెడ్యూల్డు కులాలకు మరింత వెసులుబాటును కల్పించే రీతిలో ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారుల్లోని ఎస్.సి.లకు అదనంగా పల్లెల్లో రూ.20,000/- పట్టణాలలో రూ. 30,000/-ల చొప్పున సబ్సిడీనిస్తోంది. దీనివల్ల సదరు ఎస్.సి. లబ్ధిదారులకు మరింత చౌకగా, ఇంకాస్త అందుబాటు ధరలో సొంత ఇల్లు సమకూరుతోంది. ఎస్.సి.లకు కేటాయించిన 10 లక్షల ఇందిరమ్మ ఇళ్ళను సత్వరం పూర్తిచేసేందుకు వెయ్యి కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసింది రాష్ట్ర ప్రభుత్వం.

ఇందిర ప్రభ:

గత ఐదేళ్ళలో నాలుగు విడతల్లో పంచిన భూమివల్ల లక్షా 26వేల మంది ఎస్.సి.లు లబ్ధిపొందారు. భూముల్ని పంచి అంతటితో వదిలేయకుండా ఆ భూములను సాగుకు వీలుగా అభివృద్ధి చేసుకునేందుకు 'ఇందిర ప్రభ' కార్యక్రమం ద్వారా ఎస్.సి.లకు సహకారం అందిస్తోంది ప్రభుత్వం. ఇప్పటి వరకు రూ.597.17కోట్ల వ్యయంతో భూమి అభివృద్ధి పనులు చేపట్టారు. గత ఐదేళ్ళలో 5,13,065 ఎకరాల భూమిని వినియోగంలోకి తేగా, 2008-09లో రూ.32.91 కోట్లతో 54,821 ఎకరాల బీడుభూములను సాగుభూములుగా అభివృద్ధి చేయడం జరిగింది.

పశుక్రాంతి పథకం:

గత ఏడాది పశుక్రాంతి పథకం ద్వారా ప్రభుత్వం రూ.33.82 కోట్లతో ఒక్కో యూనిట్‌కు రూ.70వేల చొప్పున ఎస్.సీ.లకు కేటాయించగా, వారు 6,941 పాల కేంద్రాలను ఏర్పాటు చేసుకున్నారు. ఇదే పథకం క్రింద 2,883 గొర్రెల పెంపకం యూనిట్లను కూడా ఏర్పాటు చేసుకోగా అందుకు ప్రభుత్వం రూ.9.57 కోట్లను కేటాయించింది.

స్వయం ఉపాధి :

షెడ్యూల్డు కులాల సహకార ఆర్థిక సంస్థ ద్వారా ఎస్.సి.లలోని అర్హులైన యువతీ, యువకులను ఎంపికచేసి వారికి వృత్తిపరమైన శిక్షణనిస్తోంది ప్రభుత్వం. గత ఏడాది 5.34 కోట్లతో 12,990 మందికి శిక్షణనిచ్చి ఉపాధి కల్పించింది.

అంతేగాకుండా స్వయం ఉపాధిని కల్పించుకునేందుకు వీలుగా వారికి రుణాలను కూడా అందిస్తోంది. ఎస్.సి.లకు అందించే రుణాలన్నింటినీ పావలావడ్డీ పథకం క్రిందకు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తోంది రాష్ట్ర ప్రభుత్వం.

పింఛన్లు

ఎంతో కాలంగా అభివృద్ధికి దూరంగా ఉన్న షెడ్యూల్డు కులాల వారిలో అత్యధికులు ఏ రోజుకారోజు కాయకష్టం చేసుకుంటూ కడుపునింపుకునే నిరుపేదలే. శరీరంలో సత్తువ ఉన్నంత వరకూ ఒడిదుడుకులను తట్టుకోగలిగినా జీవిత మలిసంధ్యలో వారికి బతుకు భారంగా మారుతుంది. ఆ సమయంలో వారిని ఆదుకుని ఆసరాగా నిలిచేందుకు ప్రభుత్వం వృద్ధాప్య పింఛన్లు అందజేస్తోంది. రాష్ట్రంలో ఈ రకమైన పింఛన్లను పొందుతున్నవారి సంఖ్య అన్ని వర్గాలలోనూ కలిపి 70 లక్షలు కాగా, వీరిలో పింఛను సౌకర్యాన్ని పొందుతున్న ఎస్.సి.లు 12,61,065 మంది.

అంబేద్కర్ జీవనధార:

దళితవాడల్లో నివసించేవారికి సురక్షితమైన తాగునీటిని సరఫరా చేసేందుకు ఉద్దేశించిన ప్రత్యేక పథకమే 'అంబేద్కర్ జీవనధార'. ఇప్పటివరకు 22.40 లక్షల జనాభా నివసించే దళితవాడలకు ఈ పథకం ద్వారా రక్షిత మంచినీటి వసతులను కల్పించింది ప్రభుత్వం. అంతేగాక 23 సి.పి.డబ్ల్యు.ఎస్. (సామాజిక ప్రజానీటి వ్యవస్థ) ప్రాజెక్టులను పూర్తిచేసి మరో 18.50 లక్షల మందికి ప్రయోజనం చేకూర్చింది.

ఉపాధిహామీ పథకం:

ఈ ఉపాధిహామీ పథకం వల్ల గ్రామాలలోని ఎస్.సి.లకు భారీగా ప్రయోజనం కలుగుతోంది. ఈ పథకం ప్రారంభించిన తరువాత ఇప్పటివరకు రాష్ట్రంలో 2,65,26,000 మందికి ఉపాధి లభించగా, షెడ్యూల్డు కులాల వారిలో 37,07,799 మందికి ప్రయోజనం కలిగింది. గత ఏడాది రూ.33 కోట్లతో 19,16,037 మంది ఎస్.సి.లకు ఉపాధిని కల్పించిన ప్రభుత్వం, ఈ ఏడాది రూ.600 కోట్లతో జిల్లా ఒక యూనిట్‌గా ఎస్.సి, ఎస్.టి. కాలనీల్లో రహదారులు, అంతర్గత రహదారుల నిర్మాణాన్ని చేపట్టాలని సంకల్పించింది.

పావలావడ్డీ పథకం:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పావలావడ్డీ పథకం క్రింద ఇప్పటి వరకు లబ్ధిపొందిన దళితుల సంఖ్య 26,40,330. 2008-09 సంవత్సరంలో మొత్తం రూ. 6,979 కోట్ల రుణాలను మంజూరు చేయగా దళితులకు రూ. 1335 కోట్ల రుణాలు అందాయి.

రాజ్యాంగ శిల్పి డా॥ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలే స్ఫూర్తిగా రాష్ట్రంలో ఎన్నడూలేని విధంగా షెడ్యూల్డుకులాల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ, వ్యవసాయ, పారిశ్రామిక, విద్యారంగాలలోవారు ఎదిగేందుకు తోడ్పాటును అందిస్తోంది మనరాష్ట్ర ప్రభుత్వం.

అట్టమీది కథ

కాపిటలిజమ్

ఓ ప్రేమకథ

ఈ టైటిల్ చూసి ఎవరైనా పెట్టుబడిదారీ వ్యవస్థ తాలూకు శృంగార చిత్రం అనుకుంటారేమో!
అస్సలు కాదు. దాన్ని సినిమా అని కూడా పిలవటం లేదు.
అయితేనేం అన్ని రకాల మసాలాలు దట్టించే హాలీవుడ్ హంగామాకూ ఏమాత్రం తీసిపోకుండా విడుదలకు ముందే దానికి ఎంతో పేరు వచ్చింది.
అసలు సినిమాను చూడకుండానే అనేక మంది ఉడుక్కున్నారు.
'కమ్యూనిస్టు పంది' మరొకటి తీశాడని కొంతమంది తమ అక్కసు తీర్చుకున్నారు.
ఇంతకూ అతనెవరనుకుంటున్నారు !!

- ఎం.కోటేశ్వరరావు

పెట్టుబడిదారీ విధానానికి పోతుగడ్డ అమెరికా. ప్రపంచ సినిమాకు పెట్టింది పేరు హాలీవుడ్. అక్కడి ఒకే ఒక్కడు మైకేల్ మూర్‌గా సుప్రసిద్ధుడైన 54 సంవత్సరాల మైకేల్ ఫ్రాన్సిస్ మూర్. కొడితే ఏనుగు కుంభస్థలాన్నే కొట్టాలన్నట్లు, అమెరికా పెట్టుబడిదారీ విధానాన్ని అమెరికాలోనే చీల్చి చెండాడేందుకు రెండు దశాబ్దాల క్రితం నడుం కట్టాడు మూర్. జనరల్ మోటార్స్ యంత్రభూతాల కోరలు తోమినవారిలో తాత, తల్లి, తండ్రి ఉండగా, కార్మికులను సంఘటితం చేసేందుకు ఏర్పరచిన కార్మిక సంఘానికి నాయకుడు మరో దగ్గరి బంధువు.

మత బోధకుడేగానీ...

కొడుకును తమ మాదిరి కార్మికుడిగా తయారు చేయటం కంటే మతబోధకుడిగా పెంచితే మంచిదనుకున్నారు మూర్ తల్లిదండ్రులు. అనుకున్నదొకటి అయింది ఒకటి. మతబోధకుడిగా మారి మౌఢ్యాన్ని మెదళ్లకెక్కించి దోపిడీ వ్యవస్థను యథాతథంగా ఉంచే పాత్రకు బదులు తన కళ్లముందు దోపిడీ వ్యవస్థలో జరుగుతున్న అన్యాయాలను ఎదిరించేందుకు జనాన్ని సమాయత్తం చేయాలన్న మహత్తర ఆశయానికి అంకితమైన వ్యక్తిగా మారతాడని ఎవరూ ఊహించి ఉండరు.

తాను కాథలిక్ క్రైస్తవుడినని చెప్పుకొనే మూర్ అబార్షన్లు, స్వలింగ సంపర్కుల వివాహాల వంటి అనేక అంశాలపై క్రైస్తవమతం చెప్పే విషయాలను ఎన్నడూ అంగీకరించలేదు. హైస్కూల్లో నాటకాలు, చర్చావేదికల్లో మునిగిపోయాడు. పద్దెనిమిదేళ్లకు 1972లో డిగ్రీ తీసుకొని మిచిగాన్ విశ్వవిద్యాలయంలో అడుగు పెట్టాడు. అక్కడ ఒక విద్యార్థుల పత్రికలో వ్యాసాలు రాశాడు. అర్థంతరంగా విశ్వవిద్యాలయం నుంచి బయటపడి 22 ఏళ్లవయస్సులో ఒక స్థానిక వారపత్రికను ప్రారంభించాడు. త్వరలోనే దానిని మిచిగాన్ రాష్ట్రం అంతటికీ విస్తరింపచేశాడు. తరువాత 1986లో కాలిఫోర్నియాలోని మదర్ జోన్స్ అనే రాజకీయ పత్రిక సంపాదకుడిగా చేరాడు. నాలుగునెలల తరువాత నికరాగువాలో మార్క్సిస్టు శాండినిస్టాలు మానవహక్కులను హరించేవారిగా వర్ణిస్తూ రాసిన ఒక వ్యాసాన్ని ప్రచురించేందుకు సంపాదకుడిగా మూర్ తిరస్కరించాడు. వాస్తవాలకు అనుగుణంగా లేదని, అక్కడ జరుగుతున్న దుర్మార్గాలను సమర్థించేదిగా ఉందని మూర్ తన అభ్యంతరాన్ని తెలిపాడు. తరువాత తన జన్మస్థలం ఫ్లింట్ ప్రాంతంలో జనరల్ మోటార్స్ కర్మాగారాలను మూయటాన్ని విమర్శిస్తూ ఒక ముఖచిత్ర కథనాన్ని ప్రచురించేందుకు ఏర్పాటు చేశాడు. అయితే యాజమాన్యం దానిని అంగీకరించకపోగా ఉద్యోగం నుంచి తొలగించింది. తనను తొలగించటం అక్రమం అని కోర్టుకు వెళ్లటంతో యాజమాన్యం రాజీకి వచ్చి 58వేల డాలర్లను పరిహారంగా ఇచ్చి కోర్టు వెలుపల ఒప్పందం చేసుకుంది. ఉద్యోగం పోయిన తరువాత ఒకటి రెండు సినిమాలు, టీవీలలో చిన్న చిన్న పాత్రలలో నటించాడు. టీవీ జర్నలిస్టుగా పనిచేశాడు.

యాజమాన్య చర్యల కథనాలే డాక్యుమెంటరీ

ఆసమయంలో అంటే 1989లో యాజమాన్యం తిరస్కరించిన జనరల్ మోటార్స్ యాజమాన్య చర్యల కథనాన్నే డాక్యుమెంటరీగా ఎందుకు తీయకూడదన్న ఆలోచన వచ్చింది. మదర్‌జోన్స్ యాజమాన్యం నష్టపరిహారంగా ఇచ్చిన 58వేల డాలర్లను జేబులో వేసుకొని రంగంలోకి దిగాడు. అదే 'రోజర్ అండ్ మి' ఫ్లింట్ ప్రాంతంలో జనరల్ మోటార్స్ తన కర్మాగారాలను మూసివేసి వాటిని మెక్సికో తరలించినపుడు ఏం జరిగిందన్నదే డాక్యుమెంటరీ కథాంశం. దానిలో కార్మికులే హీరోలు. వారితో మాట్లాడినపుడు అప్పటి జనరల్ మోటార్స్ సిఇఓ రోజర్ బి స్మిత్ పట్ల వారిలో ఉన్న ఆగ్రహాన్ని గమనించాడు. దాంతో నేరుగా రోజర్‌తోనే మాట్లాడాలని ప్రయత్నించాడు. రోజర్‌తో ముందస్తు అనుమతి లేకుండా మాట్లాడటం కుదరదని కార్యాలయ సిబ్బంది నిరాకరించారు. తరువాత అవకాశం ఇప్పిస్తానని ఒక అధికారి మూర్‌కు వాగ్దానం చేశాడు. అయితే డాక్యుమెంటరీ నిర్మాణంలో ఉన్నంత కాలం రోజర్‌తో మాట్లాడటం కుదరలేదు. ఆయన ఎక్కడకు వెళితే అక్కడకు వెళ్లాడు. ఉండి కూడా లేడనిపించాడు రోజర్. ఒకసారి సిబ్బందిచేత మెడబట్టి గెంటించినంత పని చేశాడు. ' ఈ చిత్రాన్ని ఫ్లింట్ సిటీలో చూసేందుకు అవకాశం లేదు, ఎందుకంటే థియేటర్లన్నీ మూతబడ్డాయి ' అనే సందేశంతో డాక్యుమెంటరీ ప్రారంభమౌతుంది. తాను చెప్పదలచుకున్నదానిని హత్తుకుపోయేలా చెప్పటంలో మైకేల్ మూర్ ప్రతిభ ఇక్కడే కనిపించింది. జనరల్ మోటార్స్ మూత కారణంగా ఫ్లింట్ నగరంలో జనజీవితం అంతమైందన్నది ఆ మాటలకు అర్థం.

ఆటంకాలను అధిగమించి

ఆ చిత్రాన్ని నిర్మించేందుకు అవసరమైన సొమ్ము చాలకపోతే తన ఇంటిని తాకట్టుపెట్టాడు. తీరా అది అమెరికా చరిత్రలో అప్పటివరకు వచ్చిన డాక్యుమెంటరీ చిత్రాలలో అగ్రస్థానంలో నిలిచింది. కార్పొరేషన్ల కుదింపు, బయటిదేశాలలో చౌకగా దొరికే కార్మికులకోసం కంపెనీల వెంపర్లాట,జనరల్ మోటార్స్ తీరుతెన్నులను వివరించాడు. ఆ చిత్రాన్ని విడుదల చేసేందుకు గాను వార్నర్ బ్రదర్స్ మూర్‌కు 30లక్షల డాలర్లు చెల్లించింది. అది కూడా ఒకరికార్డే. అంతకు ముందు ఏ డాక్యుమెంటరీకి అంత మొత్తం చెల్లించలేదు. డాక్యుమెంటరీకి సహరించిన కార్మికులను యాజమాన్యం ఇళ్లనుంచి తొలగించింది. వారికోసం నాలుగు ఇళ్లను కొని ఇవ్వాలని, నిరుద్యోగ కార్మికులకు ఉచితంగా చూపేందుకు 20వేల టికెట్లు ఇవ్వాలని కూడా వార్నర్ బ్రదర్స్‌తో ఒప్పందం చేసుకున్నాడు. అప్పటి నుంచి వెనుదిరగలేదు. నమ్మిన విశ్వాసాలను మార్చుకోలేదు. జనరల్ మోటార్స్ గురించి మరీ అతిగా చిత్రించారని అప్పుడు విమర్శలు చేసినవారిని తూలనాడలేదు. ఇరవై సంవత్సరాల తరువాత తాను చెప్పింది రుజువైందని గొప్పలు పోలేదు. తనకు జనరల్ మోటార్స్‌పై వ్యక్తిగతంగా ఎలాంటి కోపం లేదని, అందుకు అవకాశం ఇచ్చిన పెట్టుబడిదారీ విధానంపై మాత్రమే తన వ్యతిరేకత అని చెప్పాడు. ఆ విధాన ఘోరవైఫల్యం, దోపిడీ, దానికి తోడ్పడేవారి బాగోతాల బట్టబయలే తాజా చిత్ర కథ.

విభిన్నశైలి

ముందస్తు ప్రదర్శనలతో హాలీవుడ్‌లో ప్రచారం పొందటం అందరూ చేస్తారు. కాని మూర్‌శైలి అందుకు భిన్నం.

'కాపిటలిజం' చిత్రం వెనిస్, టొరొంటో చిత్రోత్సవాలలో విమర్శకుల ప్రశంసలు పొందింది. వెనిస్‌లో మాట్లాడుతూ 'పెట్టుబడిదారీ విధానం ఒక సైతాన్, మీరు దానిని అదుపు చేయలేరు. నా చిత్రం చూసిన తరువాత జనం కొద్దిగా అయినా మేలుకుంటారు, తమకు ఎంతో హాని చేస్తున్న వ్యవస్థలో తాము భాగస్వాములం అవుతున్నామని గ్రహిస్తారని ఆశిస్తున్నాను' అన్నారు. లాస్ ఏంజెల్స్ నగరంలో ముందస్తు ప్రదర్శనకు ఏర్పాట్లు చేసుకున్న తరుణంలో తమ నగరంలో ప్రదర్శన ఏర్పాటు చేయాలని కాలిఫోర్నియా నర్సుల అసోసియేషన్, కార్మిక సంఘం ఆహ్వానించాయి. లాస్‌ఏంజెల్స్ వెళితే తన చిత్రానికి మీడియా ఎంతో ప్రాచుర్యం ఇస్తుందని తెలిసినా కార్మికుల కోర్కెను కాదనలేక కాలిఫోర్నియా వెళ్లిన కార్మిక పక్షపాతి మూర్. అక్కడి నుంచి పిట్స్‌బర్గ్ వెళ్లి అక్కడ కార్మిక సంఘమైన ఎఎఫ్ఎల్-సిఐఓ వార్షిక సభలో పాల్గొన్నారు. అక్కడ



సంచలనాత్మక చిత్రాలు

మైకేల్ మూర్ గతంలో తీసిన సంచలనాత్మక చిత్రాలలో 'బౌలింగ్ కొలంబైన్, ఒకటి. ఇది 2002లో వచ్చింది. అమెరికాలో తుపాకి సంస్కృతిని బట్టబయలు చేసింది. కొలంబియాని ఒక స్కూలులో 1999లో జరిగిన దారుణమారణకాండ పూర్వరంగంలో ఈ చిత్రాన్ని నిర్మించారు. దీనికి అత్యధిక కలెక్షన్లు వచ్చినట్లు నమోదైంది. తరువాత వచ్చి ఫారెన్‌హీట్ ఆ రికార్డును బద్దలు కొట్టింది. అమెరికాలో 12కోట్ల డాలర్లు, ప్రపంచం మొత్తం మీద 20 కోట్ల డాలర్లను వసూలు చేసింది. జూనియర్ బుష్ అధికారంలోకి వచ్చిన తరువాత ఆయన వ్యవహరించిన తీరును, న్యూయార్క్‌లో ప్రపంచవాణిజ్య కేంద్రంపై దాడి, తదనంతర పరిణామాలపై ఈ చిత్రం నిర్మించారు. మూర్ మరొక చిత్రం 'సికో' ఇది అమెరికాలోని ఆరోగ్యబీమా దోపిడీని, కోట్లమందికి ఆరోగ్య రక్షణలేని దుస్థితిని వివరిస్తుంది. గతేడాది మూర్ నిర్మించిన మరొక చిత్రం 'స్లాకర్ అప్‌రైజింగ్' దీన్ని అమెరికా, కెనడాలలోని తన అభిమానులకు ఇంటర్నెట్ ద్వారా ఉచితంగా పంపిణీ చేశారు. తన తొలి చిత్రం'రోజర్ అండ్ మి'కి ఇరవై సంవత్సరాలు నిండుతున్న సందర్భంగా తన కానుక అనిప్రకటించారు. అమెరికా ఎన్నికలలో ఓటు చేసేందుకు నిరాసక్తతను ప్రదర్శిస్తున్న యువతను మేల్కొలిపేందుకు దీనిని ఉద్దేశించారు. బుష్ విధానాలను తూర్పారబట్టిన ఈ చిత్రాన్ని నిర్మించేందుకు రిపబ్లికన్లు అడ్డుకున్నారు. విడుదల తరువాత కళాశాలల్లో ప్రదర్శించవద్దని అధికారులపై వత్తిడి, ప్రలోభాలకు పాల్పడ్డారు. ఎవరైనా దీనిని ప్రదర్శించకుండా అడ్డుకుంటే ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ ప్రదర్శించాలని అందుకుగాను ఉచితంగా డివిడీలను అందచేస్తున్నట్లు మూర్ ప్రకటించారు. గతేడాది జరిగిన ఎన్నికలలో దీని ప్రభావం గణనీయంగా పడింది. అనేక మంది యువతీ యువకులు తొలిసారిగా తమ ఓటింగ్ హక్కును వినియోగించుకొని బుష్‌కు వ్యతిరేకంగా ఓటు చేశారు. ఒబామా ఎన్నికలో యువత ఒక ముఖ్యపాత్ర వహించిన అంశం తెలిసినదే.



ప్రదర్శన సందర్భంగా వెల్లడైన ప్రజాభిమానం గత రెండుదశాబ్దాలలో తాను చూడలేదని మూర్ పేర్కొన్నాడు. ఈ చిత్రం విడుదల కావటం కొంతమంది ధనవంతులకు సంతోషంగా లేదు, ఎందుకంటే ఇది ధనికులైన ఒకశాతం మందికి సంబంధించింది కాదు అన్నారు. కాపిటలిజం చిత్రాన్ని నిర్మించేందుకు 18నెలలు పట్టింది. ఆ సమయంలో నేనూ మాసిబ్బంది ఒకటే అనుకున్నాం. ఈ చిత్రంలో మనం చిత్రించిన అంశాలను చూసిన తరువాత అధికారంలో ఉన్నవారు మనకు తదుపరి చిత్రానికి అప్పులిచ్చేందుకు తిరస్కరించవచ్చు, ఒకవేళ అదే జరిగితే ఈ చిత్రమే కొంతకాలం పాటు చివరిది కావచ్చని అనుకున్నామని మూర్ వ్యాఖ్యానించారు. వెనిస్ చిత్రోత్సవంలో కాపిటలిజం చిత్రానికి యువజన బహుమతి లభించింది. అంటే న్యాయనిర్ణేతలుగా యువతీ యువకులే నిర్ణయించే అవార్డు ఇది. మరొక అవార్డు ఇటాలియన్ సినిమా నటీనటులు ఇచ్చే ఓపెన్ ప్రైజ్‌ను కూడా ఈ చిత్రం సొంతం చేసుకుంది.

ఎన్నో ఆంక్షలు

న్యూయార్క్, లాస్‌ఏంజల్స్ నగరాలలో రెండువారాల ముందే ఈ చిత్రం విడుదలైంది. అమెరికా అంతటా అక్టోబరు రెండున వెయ్యి థియేటర్లలో విడుదల కాబోతోంది. దానికంటే మందు పలు నగరాలలో ప్రత్యేక ప్రదర్శనలు ఇచ్చారు. డెట్రాయిట్ థియేటర్ల యజమానులైన జనరల్ మోటార్స్ ప్రతినిధులు కక్షతో సినిమాను ప్రదర్శించవచ్చుగాని మూర్ విలేకర్లతోగాని, ప్రేక్షకులతోగాని మాట్లాడకూడదని ఆంక్షలు విధించి తమ వ్యతిరేకతను వెల్లడించుకున్నారు.

మైకేల్ మూర్ గత పాలకులైన రీగన్,బుష్ విధానాలపైనే విమర్శలకు పరిమితం కాలేదు. గత ఎన్నికలలో డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి బరాక్ ఒబామాకు మద్దతు ఇచ్చారు. అయితే అమెరికా ఆర్థిక సంక్షోభ కారణాలపై ఒబామా వైఖరిని ఆయన తప్పుపట్టారు. వాల్‌స్ట్రీట్(అమెరికన్ కార్పొరేట్ సంస్థలకు మరోపేరు)తో ప్రస్తుత సంక్షోభానికి జనం కూడా బాధ్యులేనని, రుణాలను చెల్లించలేమని తెలిసీ తాకట్టురుణాల కోసం క్రెడిట్ కార్డులను తీసుకున్నారని ఒబామా చేసిన వ్యాఖ్యలతో విభేదించారు.' జనం ఎప్పటినుంచో తమ ఆదాయాలకు మించి ఖర్చు చేస్తున్నది తెలిసిందే. ఒక వేళ అదే కారణమైతే గతంలో ఎందుకు సంక్షోభం తలెత్తలేదో చెప్పాలని ప్రశ్నించారు. కాపిటలిజం సినిమా నిర్మాణానికి అవసరమైన సొమ్మును స్వేచ్ఛా మార్కెట్లను పూర్తిగా సమర్థించే లిబర్టీ మీడియా అధిపతి జాన్ మలోన్ సమకూర్చారని లాస్‌ఏంజల్స్ టైమ్స్ వ్యంగ్యంగా పేర్కొన్నది.' ఈ ప్రపంచంలోని జాన్ మలోన్స్ వంటివారు సమాజంలోని దిగువతరగతి గురించే ఆందోళన చెందుతారు.ఎందుకంటే వారు సొమ్ము చేసుకొనే వ్యాపారంలో ఉన్నారు.వారికి నేను డబ్బు సంపాదించి పెడతాను. అందువల్లనే థియేటర్లలో నాచిత్రం విడుదల కావటానికి అవకాశం దొరికింది ఎందుకంటే మిలియన్ల కొలది సొమ్ము నాచిత్రం సంపాదించి పెడుతుంది కనుక' అని మూర్ వ్యాఖ్యానించారు. కాపిటలిజం చిత్రంలో తెల్లవారు, నల్లవారు,రంగుజాతీయులన్న బేధం లేకుండా ఆర్థిక సంక్షోభానికి ప్రభావితులైన అందరి వ్యధా భరిత కథలు, గాధలను వారి చేతే చెప్పించారు. రుణం చెల్లించనందుకు ఇల్లు ఖాళీ చేయాలన్న నోటీసును చూపుతూ నేపథ్యంలో 'ఇదీ పెట్టుబడిదారీ విధానం, మనకు ఇస్తూ మననుండి తీసుకొనే ఒక వ్యవస్థ ఎక్కువ సందర్భాలలో మననుంచి తీసుకొనేదే ఎక్కువ' అని మూర్ వ్యాఖ్యానిస్తాడు. ఒక దృశ్యంలో ఒక క్రైస్తవ పూజారి ఇంటర్వ్యూ ఉంది.'పెట్టుబడిదారీ విధానం అనైతికం, అసభ్యకరమైనది, సిగ్గుమాలినదని' పూజారి చెబుతాడు. జీసస్ దీనిని ఏమాత్రం అంగీకరించి ఉండేవారు కాదన్న మూర్ వ్యాఖ్యానం వినిపిస్తుంది. ఇలా గత రెండు సంవత్సరాలలో లేమాన్ బ్రదర్స్, ఏఐజి, జనరల్ మోటార్స్ ఒకటేమిటి అమెరికా ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేసిన బడా సంస్థల గుట్టును తన హాస్యభరిత వ్యాఖ్యానాలతో రట్టు చేశారు ఈ చిత్రంలో.

మైకేల్ మూర్ తదుపరి చిత్రం పత్రికా రంగంపై ఉండవచ్చని మూర్ మాటలను బట్టి వెల్లడైంది. మైకేల్ మూర్ రానున్న రోజుల్లో డాక్యుమెంటరీలు తీసే అవకాశం లేదని లాస్ ఏంజల్స్ 'టైమ్స్' పత్రికలో వచ్చిన వార్తలను టొరొంటో చిత్రోత్సవం సందర్భంగా ఆయన దృష్టికి తేగా పెట్టుబడిదారీ విధానం పత్రికలు తమ నాలుకలను తామే చీల్చుకొనేట్లు చేసిందని వ్యాఖ్యానించారు. దీన్ని బట్టి ఆయన ఈసారి పత్రికల బండారాన్ని బయటపెడతారని భావిస్తున్నారు. కాపిటలిజం చిత్రం విడుదలకు ముందే పెట్టుబడిదారుల ఆగ్రహానికి గురైందన్నది స్పష్టం. అంటే కార్మికులు దాన్ని అమితంగా అభిమానిస్తారని వేరే చెప్పనవసరం లేదు.

★



ఆరోగ్యం

గుండె జబ్బు వచ్చిందనగానే రోగి కుటుంబీకులు, చుట్టాలు, పక్కాలు అంతా డీలా పడిపోతారు. కానీ ఇప్పుడు అన్ని రకాల చికిత్సలూ అందుబాటులో వున్నాయి. గాభరాపడాల్సిందేమీ లేదు. మరైతే ఆ చికిత్సా పద్ధతులేంటో ఈవారం తెల్సుకుందామా.

గుండె జబ్బులు చికిత్సా పద్ధతులు

గుండెజబ్బు నిర్ధారణ కాగానే యూరోకైనేజ్ అనే మందును దాదపు 15 నుంచి 20 నిమిషాలలోపు రక్తనాళాల్లోకి ఇస్తారు.

అంతేకాకుండా స్వచ్ఛమైన ఆక్సిజన్, హెపారిన్, ఆస్ప్రిన్, క్లోపిడోగ్రివ్, బీటాబ్లాకర్, ఆంజియా టెన్సిన్ రెసిస్టార్, బ్లాకర్ వంటి మందులు వాడతారు. గుండెజబ్బు వచ్చిన ఆరుగంటలలోపు, ఇసిజిలో 'క్యూ' వేవ్స్ ఏర్పడే ముందు ఈ మందు ఇవ్వడం వల్ల ప్రయోజనం ఉంటుంది.

ఆ తర్వాత రోగి ఆరోగ్యకరంగా స్థిరపడ్డాక కార్డియాలజిస్టు అతనికి ఆంజియోగ్రామ్ పరీక్ష చేస్తారు. గుండెపోటును నిర్ధారించడానికి ఇది కచ్చితమైన పరీక్ష. ఈ పరీక్ష ద్వారా కుడి, ఎడమ కరోనరీ ఆర్టరీస్‌లో ఏ రక్తనాళం ఎంత మాత్రం దెబ్బతిన్నదో కచ్చితంగా తెలుస్తుంది.

ఆంజియోగ్రామ్ చేసే ముందు రోగి విశ్రాంతిగా ఉండడానికి కొన్ని మందులు ఇస్తారు. అయితే రోగి పూర్తిగా మత్తులో ఉండడు. ఈ పద్ధతిలో కాథ్‌లాబ్‌లో సన్నని ట్యూబ్‌ని ధమనిలోకి పంపుతారు. ప్రత్యేకమైన మందుని ఈ ధమనిలోకి ఎక్కిస్తారు. ఎక్స్‌రే తీయడం ద్వారా గుండెకు సంబంధించిన రక్తనాళాల రక్తప్రసరణ గురించి తెలుసుకోవచ్చు. ఈ రక్తనాళాల్లోని లోపాన్ని బట్టి బైపాస్ సర్జరీ ద్వారా కానీ, అవసరమైతే స్టంటులు వాడటం ద్వారా కానీ నయం చేయవచ్చు.



ఆంజియో-ప్లాస్టీ

దీనిలో ఒక బెలూన్ సహాయంతో రక్తనాళాల్లోగల అడ్డును(బ్లడ్‌క్లాట్) వెడల్పు చేయడం ద్వారా సాధారణ రక్తనాళాల్లా పని చేస్తాయి.

స్టంటింగ్

స్టంటింగ్‌లో ఒక పరికరం వాడతారు. ఇది కరోనరీ ధమనిలో రక్త సరఫరాను పునరుద్ధరిస్తుంది. స్టంటు ట్యూబ్‌ని పోలి ఉంటుంది. లోపల స్టెయిన్‌లెస్ స్టీలు లేదా కోబాల్ట్ మెటల్‌ను ఉపయోగిస్తారు. ఒక చిన్న బెలూన్‌పై స్టంటు అమర్చి అడ్డుగా ఉన్న ప్లేక్‌ని తొలగిస్తారు. ప్రస్తుతం కొత్త తరహాకు చెందిన స్టంటులు అందుబాటులోకి వచ్చాయి. వీటిని మెటికేడిట్ స్టంటు అంటారు.

వ్యాధిగ్రస్తులు తీసుకోవలసిన జాగ్రత్తలు

1. రక్తపోటును నియంత్రించుకోవాలి.

2. అధికమైన షుగరును కంట్రోల్ చేసుకోవాలి.

3. మామూలు బరువు ఉండాలి.

4. కొలెస్ట్రాల్ తగ్గించుకోవాలి.

5. ధూమపానం మానేయాలి.

6. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి.

7. ఆపరేషన్ తరువాత కూడా కొలెస్ట్రాల్ తగ్గడానికి మందులు వాడాల్సి ఉంటుంది.

అంతేకాకుండా సాధారణ వ్యాయామం చేయడ [illegible] ధికంగా శ్రమ చేయకూడదు.

★

దక్షిణ భారతదేశంలోనే అత్యంత ప్రధాన దేవస్థానమైన కనకదుర్గమ్మ గుడి విజయవాడలో ఉండటంతో పెద్దఎత్తున యాత్రికులు వస్తుంటారు. నగరవాసులు కూడా ఎంతో ఉత్సాహంగా దసరా జరుపుకుంటారు. దసరా వస్తుందనగానే నగరంలో పగటి వేషగాళ్లు దర్శనమిస్తుంటారు. దుర్గగుడికి వున్న చారిత్రక నేపథ్యం దృష్ట్యా గతంలో పెద్దఎత్తున జంతుబలులు ఇచ్చేవారు. ప్రభుత్వం నిషేధించడంతో ఇప్పుడవి జరగడం లేదు. దసరా సందర్భంగా ఇందద్రకీలాద్రి స్థల పురాణం... నవరాత్రి ఉత్సవాల గురించి చెప్పుకుందామా!

ఇంద్రకీలాద్రి...
దేవీ నవరాత్రి ఉత్సవాలు

-వల్లభనేని సురేష్

శ్రీశక్తి స్వరూపిణి అయిన కనకదుర్గాదేవికి శరన్నవరాత్రులు ఎంతో ముఖ్యమైనవి. ఇంద్రకీలాద్రి పర్వత పాదభాగాన్ని తాకుతూ పరవళ్లు తొక్కే కృష్ణవేణి చెంతగల ఈ పర్వతానికి ఇంద్రకీలాద్రి అని పేరు రావడానికి గల కారణం వివరించే పురాణ కథ ఒకటి ప్రచారంలో వుంది. పూర్వం కిలుడు అనే యక్షుడు ఆదిపరాశక్తి అయిన దుర్గాదేవి గురించి తీవ్రమైన తపస్సు చేశాడు. అతని తపస్సుకు మెచ్చిన అమ్మవారు కీలుడిని వరం కోరుకోమనగా సంతోషించిన ఆయన జగన్మాతను అన్నివిధాలా ప్రార్థించి ఎల్లప్పుడూ తనపై ఉండాలని కోరాడు. దీంతో పర్వత రూపాన్ని ధరిస్తే కృతయుగంలో అసుర సంహారానంతరం నీపై కొలువుంటానని వరం ప్రసాదించిందని చెబుతారు. కీలుడు పర్వత రూపాన్ని పొంది దేవీ అనుగ్రహం కోసం ఎదురు చూస్తుండగా కృతయుగంలో దుష్టదనుజుడైన మహిషారుణ్ణి సంహరించాక కీలుడికిచ్చిన వరం ప్రకారం మహిషాసురమర్ధిని స్వరూపంతో కీలాద్రిమీద ఆవిర్భవించిందని కొన్ని పురాణాలు చెబుతున్నాయి. స్వర్ణమయ కాంతులతో సూర్య ప్రభలతో ప్రకాశిస్తున్న ఆ మహిషాసురమర్ధిని కొలువున్న కీలాద్రి పర్వతంపైకి ఇంద్రాదిదేవతలంతా నిత్యం వచ్చి పూజలు చేస్తుండటంతో అప్పటి నుండి కీలాద్రికి ఇంద్రకీలాద్రి అని పేరొచ్చిందని చెప్తారు.

నవరాత్రి అలంకరణలు

శరన్నవరాత్రుల్లో అమ్మవారిని స్వర్ణకవచాలంకృత కనకదుర్గాదేవి, శ్రీబాలాత్రిపుర సుందరిదేవి, శ్రీ అన్నపూర్ణాదేవి, శ్రీగాయత్రిదేవి, శ్రీలలితాత్రిపురసుందరీదేవి, శ్రీమహాలక్ష్మిదేవి, శ్రీసరస్వతిదేవి, శ్రీదుర్గాదేవి, మహిషాసురమర్ధినీదేవి రూపాల్లో అలంకరిస్తుంటారు. ఇవన్నీ మహిళను వివిధ రూపాల్లో మహిమాన్వితంగా చూపేవే.

స్వర్ణకవచాలంకృత శ్రీకనకదుర్గాదేవి

శరన్నవరాత్రి మహోత్సవాల్లో మొదటిరోజు అశ్వయుజ శుద్ధపాడ్యమినాడు అమ్మవారిని స్వర్ణ కవచాలంకృత శ్రీకనక దుర్గాదేవిగా అలంకరిస్తారు. ఈ అలంకారానికి ఓ విశిష్టత ఉంది. ఒక పసిబాలుడి మృతికి కారణమైన తన కుమారుడికి మాధవవర్మ అనే రాజు మరణశిక్ష విధిస్తాడు. ఆయన ధర్మబుద్ధికి మెచ్చి అమ్మ కనకవర్షం కురిపించిందని చెప్తారు. దీంతో శరన్నవరాత్రి తొలిరోజు స్వర్ణ కవచాలంకృత శ్రీకనకదుర్గాదేవి అలంకారంలో తీర్చిదిద్దుతారు.

శ్రీబాలాత్రిపుర సుందరీదేవి

రెండోరోజు అమ్మవారిని శ్రీబాలాత్రిపురసుందరీదేవిగా అలంకరిస్తారు. త్రిపురాత్రయంలో బాలాసుందరీదేవిరూపం



మొదటిది.

శ్రీ అన్నపూర్ణాదేవి

మూడోరోజు అమ్మవారిని శ్రీఅన్నపూర్ణాదేవిగా అలంకరిస్తారు. అన్నం పరబ్రహ్మస్వరూపం, సర్వజీవనాధారం. అటువంటి అన్నాన్ని ప్రసాదించే అమ్మగా, నిత్యాన్నదానేశ్వరిగా అన్నపూర్ణాదేవి మనకే కాక సకల జీవరాసులకూ ఆహారాన్ని ప్రసాదిస్తుందని విశ్వసిస్తారు.

శ్రీగాయత్రీదేవి

నాలుగోరోజు అమ్మవారిని శ్రీగాయత్రీదేవిగా అలంకరిస్తారు. సకల మంత్రాలకూ మూలమైనశక్తిగా, వేదమాతగా భావిస్తారు.

శ్రీలలితాత్రిపుర సుందరీదేవి

త్రిపురాత్రయంలో రెండోశక్తి ఈ లలితాదేవి. కనుకనే బాలా త్రిపుర సుందరీదేవిగా పిలవబడుతోంది. ఐదవ రోజు ఈ అమ్మవారి అలంకరణ చేస్తారు.

శ్రీమహాలక్ష్మీదేవి

మంగళప్రదమైన దేవత మహాలక్ష్మీదేవి. దుర్గాసప్తశతి అంతర్గతమైన దేవిచరిత్రలో ఆదిపరాశక్తి మహాకాళి, మహాలక్ష్మి, మహాసరస్వతి అనే రూపాల్ని ధరించి దుష్టరాక్షస సంహారం చేసిందని పురాణాలు చెప్తున్నాయి.

శ్రీసరస్వతీ దేవి

మూలానక్షత్రం నాడు అమ్మవారిని శ్రీసరస్వతీదేవిగా అలంకరిస్తారు. మానవులకు సకల విద్యల్నీ ప్రసాదించి వారిలో జ్ఞానదీపాన్ని వెలిగించే విద్యాశక్తి సరస్వతి త్రిశక్తుల్లో మహాశక్తి.

శ్రీదుర్గాదేవి

అష్టమీతిథిరోజు రురుకుమారుడైన దుర్గముడు అనే రాక్షసుడిని సంహరించడంతో దుర్గాదేవిగా పేరొందిందని పండితులు చెబుతున్నారు.



శ్రీమహిషాసురమర్దనీదేవి

శరన్నవరాత్రుల్లో ఆఖరి రోజు నవమి. దీన్నే మహర్నవమి అని కూడా అంటారు. దీనికి కూడా ఓ పురాణగాధ ప్రచారంలో వుంది. చండీ సప్తశతిలో మహాలక్ష్మి రూపిణి అయిన దుర్గాదేవి అష్టభుజాలతో దుష్టరాక్షసుడైన మహిషారుడిని చంపి లోకాలన్నిటికీ మేలు చేస్తుంది. మహిషాసురుడి వల్ల కష్టాపడుతున్న దేవతలందరూ తమ శక్తిని, తేజస్సులను కలిపి, ఆయుధాలన్నీటినీ ఒకచోట చేర్చి కనకదుర్గాదేవికి ఇస్తారు. హిమవంతులు తన వంతుగా సింహాన్ని వాహనంగా పంపిస్తాడు. అలా సింహవాహినిగా రూపొందిన ఆ శక్తి వికటాట్టహాసం చేసి మహిషాసురుడి సేనాపతులైన చిక్షురుడు, చామరుడు, ఉదగ్రుడు, భాష్కలుడు బిడాలుడు వంటి రాక్షసులందరినీ సంహరిస్తుంది. చివరకు మహిషారుడిని చంపి అలా మహిషాసురమర్దినిగా పేరుగాంచింది. దేవి నవరాత్రుల్లో తొమ్మిది రోజులు ముగిసిన తరువాత జరుపుకునేది విజయదశమి.

ప్రస్తుత పరిస్థితి

దేశంలోని పలు ప్రాంతాల నుండి శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వారి దేవస్థానాన్ని అనునిత్యం సుమారు 10 వేల మంది, శుక్ర, శనివారాల్లో లక్షలాది మంది భక్తులు దర్శనం చేసుకుంటారు. ఇంద్రకీలాద్రిపైకి 1964వ సంవత్సరంలో ఘాట్‌రోడ్డును నిర్మించడంతోపాటు దేవస్థానం భక్తుల సౌకర్యార్థం బస్సులను నడుపుతోంది. ఆలయ ఆదాయం క్రమక్రమంగా పెరుగుతూ వస్తోంది. అయితే ఇంద్రకీలాద్రిపై భక్తుల సౌకర్యాలు అంతంతమాత్రమే.

కొలిక్కి వస్తున్న రాజగోపుర నిర్మాణం

లభ్యమౌతున్న చారిత్రక ఆధారాల మేరకు దుర్గగుడి క్రీస్తుశకం 6వ శతాబ్దపునాటిదిగా ప్రచారంలో ఉంది. ఎంతో విశిష్టత కలిగిన కనకదుర్గ అమ్మవారి ఆలయానికి రాజగోపురం లేకపోవడం కూసింత ఆశ్చర్యం కలిగిస్తుంది. ఇటీవలే దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఉన్నతాధికారులు ఈ విషయంపై దృష్టి సారించి రాజగోపుర నిర్మాణానికి రంగాన్ని సిద్ధం చేశారు. రాజ గోపురం గుడికి, నగరానికి అభిముఖంగా నిర్మితమవ్వాలి. అయితే ఏమాత్రం జాగాలేని ఇంద్రకీలాద్రిపై రాజగోపురం పునాదులు వేసేందుకు చోటు లేదు. దీంతో ఆలయానికి దిగువభాగంలో ఉన్న మెట్ల మార్గం పక్క నుంచి రాజగోపురానికి పునాదులు వేశారు. ప్రస్తుతం పనులు జరుగుతున్నాయి. ప్రస్తుతం ప్రధాన ఆలయం పుత్తడికాంతులతో వైభవంగా తయారైంది.

★



పూర్తిచేస్తేపోలా...

పిల్లలూ...చక్కగా ఆడుకుంటున్న అమ్మాయి బొమ్మ బావుంది కానీ సగమే వుందికదూ. పోనీలే మిగతా సగం ఎంచక్కా మనం పూర్తి చేద్దామా.

ఎన్నున్నాయో మరి?

ఫ్రెండ్స్... పైనున్న చక్కటి బొమ్మలో కొన్ని రకాల స్వీట్లపేర్లు ఇంగ్లీషులో ఉన్నాయి. మరి అవి ఎన్నో, ఏమేంటో చెప్పగలరా?

ఆ బెలూన్ ఎవరిదబ్బా!

ఫ్రెండ్స్! కింద ఐదుగురు పిల్లలు ఎంచక్కా బెలూన్లతో ఆడుకుంటున్నారు. కానీ ఎప్పుడు తెగిపోయిందో ఒకరి బెలూన్ పోయింది. ఆ పోయిన బెలూన్ ఎవరిదో చెప్పండి.



చుక్కలు కలిపేద్దాం

ఆకుల నక్క

పిల్లలూ! చూశారుగా ఈ వారం మీకోసం నక్కను తీసుకొచ్చాం. మీరు కూడా ఇలాంటి ఆకారాలున్న ఆకులు తీసుకుని నక్కను తయారు చేస్తారుగా.



పదాలు రాసేద్దాం

పిడుగులూ... కింద కనిపిస్తున్న గళ్లలో కొన్ని అక్షరాలు కనిపిస్తున్నాయిగా. వాటి పక్కనే వాటికి సంబంధించిన బొమ్మలు కూడా ఉన్నాయి. మరింకెందుకు ఆలస్యం. ఆ పేర్లేవో చకచకా రాసేద్దాం.





ఎన్ని టెడ్డీబేర్లో....

చిన్నారులూ...బోలెడు టెడ్డీబేర్లు కనిపిస్తున్నాయి కానీ గజిబిజిగా వున్నాయి. మీరేం చేస్తారంటే జాగ్రత్తగా అవి ఎన్నో లెక్కపెట్టండే. కావాలంటే ఒక్కోదానికి ఒక్కోరంగువేసి చూడండి.

జంతువులేవో చెప్తారా?

పిల్లలూ... పైన వున్న కొన్ని అక్షరాల ఆధారంగా 8 జంతువుల పేర్లు రాయొచ్చు. మరి రాస్తారా.



జవాబులు

ఎన్నున్నాయో మరి!: మొత్తం 6. cookie, candy cane, pie, cake, chocolate, taffy.

ఆ బెలూన్ ఎవరిదబ్బా..: చివరి అబ్బాయికి బెలూన్ లేదు.

ఆ జంతువులేవో చెప్తారా?: ox, fox, goat, cow, dog,cat, bat.

పదాలు రాసేద్దాం: bat,pea, rat, star, egg,

ఎన్ని టెడ్డీబేర్లో...: 9



గట్టి పకోడి



వెజిటబుల్ పలావ్



అటుకుల ఉప్మా



మటర్ కచోరి

గట్టి పకోడి

కావలసిన పదార్థాలు

సెనగపిండి - పావుకిలో, అల్లం - 100 గ్రాములు, కారం - సరిపడా తినే సోడా - చిటికెడు, జీలకర్ర - 1టేబుల్ స్పూను, ఉప్పు - రుచికి సరిపడా, నూనె - వేయించడానికి.

తయారు చేసే పద్ధతి

అల్లం నూరి సెనగపిండిలో వెయ్యాలి. కారానికి బదులు పచ్చి మిరపకాయలు నూరి కూడా వేసుకోవచ్చు. జీలకర్ర, ఉప్పు, సోడా అన్నీ సెనగపిండిలో వేసి కొంచెం గట్టిగా కలపాలి. కలిపితే చేతికి అంటుకునేలా వుండాలి పిండి.

కాగుతున్న నూనెలో ఈ పిండిని చిదుముతుంటే బాగా వేగుతుంటాయి. వేగినవాటిని తీసి మళ్ళీ మళ్ళీ వేస్తూ వుండవచ్చు. వేడిగా తింటే బాగుంటాయి. చల్లారేకొద్దీ గట్టిపడతాయి.

వెజిటబుల్ పలావ్

కావలసిన పదార్థాలు

బియ్యం - 2కప్పులు, పచ్చిబటాని - 100గ్రాములు, ఉల్లిపాయలు - 4, కుంకుమపువ్వు - 1స్పూన్, బంగాళదుంపలు - 2, పలావ్ ఆకులు - కొంచెం, కాలీఫ్లవర్ - కొంచెం, మిరపకాయలు - 5, వెల్లుల్లి పాయ - 1 (చిన్నది), అల్లం - అంగుళం ముక్క, కొత్తిమీర - కొంచెం, లవంగాలు -5, గసగసాలు - 2 స్పూన్లు, దాల్చినచెక్క - కొంచెం, పసుపు - కొంచెం, ఎండుమిర్చి - 4 గ్రాములు, నెయ్యి - 2 కప్పులు

తయారు చేసే పద్ధతి

ముందుగా అన్నం వండుకోవాలి. బంగాళదుంపలు వుడకబెట్టి ముక్కలుగా తరిగి వుంచాలి. క్యారెట్, కాలిఫ్లవర్, టమోటో, మిరపకాయలు చిన్న చిన్న ముక్కలుగా తరిగి వుంచాలి. మసాలా దినుసులన్నీ మెత్తగా నూరి వుంచాలి. మూకుడులో నెయ్యి వేసి కాగిన తర్వాత ఎండుమిర్చి వేసి వేయించాలి. తర్వాత తరిగి పెట్టుకున్న ముక్కలన్నీ వేసి వుడకబెట్టాలి.

వుడికిన తర్వాత అన్నం, మసాలా ముద్దవేసి కలియబెట్టాలి. తర్వాత మరో కప్పు నెయ్యివేసి దింపెయ్యాలి, కావలసినవారు జీడిపప్పు, కిస్మిస్ కూడా వేయవచ్చు. కుంకుమపువ్వు వేన్నీళ్ళలో నానవేసి ఆ నీళ్ళని పలావుమీద చల్లితే మంచి సువాసన వస్తుంది. దీనిపేరే వెజిటబుల్ పలావ్. ఇందులో ఎన్నిరకాలయిన కూరగాయలయినా వేసుకోవచ్చు. కూరగాయలు ఎక్కువ అయ్యేకొద్దీ బియ్యంపాలు ఎక్కువ వెయ్యాలి అంతే.

అటుకుల ఉప్మా

కావలసిన పదార్థాలు

అటుకులు - పావు కిలో, ఉల్లిపాయలు - 4, కొబ్బరిచిప్ప - ఒకటి, పసుపు - చిటికెడు, బంగాళదుంపలు - 2, ఎండుమిర్చి - 4, పచ్చిమిర్చి - 10, నూనె - 1 కప్పు, ఉప్పు - తగినంత, సెనగపప్పు - 1స్పూన్.

తయారుచేసే పద్ధతి

అటుకులు శుభ్రంగా కడిగి నానబెట్టాలి. ఉల్లిపాయలు, బంగాళ దుంప, పచ్చిమిర్చి ముక్కలుగా తరిగి వుంచుకోవాలి. కొబ్బరికోరు తీసుకొని పెట్టుకోవాలి. ఒక పాత్రలో నెయ్యివేసి బాగా కాగిన తర్వాత సెనగపప్పు, ఎండు మిర్చి వేయించాలి. పచ్చిమిర్చి, ఉల్లిపాయలు, బగాళదుంప ముక్కలువేసి వేయించి కొద్దిగా నీళ్ళు పొయ్యాలి. అందులో సరిపడిన ఉప్పు వేస్తే కరిగిపోతుంది. పసుపు కూడా అప్పుడే వేయవచ్చు. నీళ్ళు కాగుతుండగా అటుకులు పోసి బాగా కలబెట్టాలి. మూత గట్టిగా పెడితే పది నిముషాల లోపునే అటుకుల ఉప్మా తయారవుతుంది. అందులో కొబ్బరికోరు వేసి దింపెయ్యవచ్చు.

మటర్ కచోరి

కావలసిన పదార్థాలు

పచ్చిబటాని - అరకిలో, మైదా - పావుకిలో, డాల్డా - పావుకిలో, కారం - స్పూన్, ఉప్పు - చాలినంత, గరంమసాలా పౌడర్ - అరస్పూన్, ధనియాలపొడి - 1 స్పూన్, పచ్చిమిరప కాయలు - 6, కొత్తిమీర - కొద్దిగా.

తయారు చేసే పద్ధతి

మైదాలో రెండుస్పూన్ల నూనె వేసి అందులో కొంచెం వేడినీళ్ళు పోసి చపాతి ముద్దలా కలుపుకోవాలి. మూకుడులో నూనెవేసి కాగిన తర్వాత పచ్చిమిరపకాయలు వేయించాలి. బటానీలు, ఉప్పు, కారం, మసాలా పౌడర్, ధనియాలపొడి, కొత్తిమీర వేసి బాగా వేగనివ్వాలి. మూతపెడితే మగ్గుతాయి.

వుడికిన బటానీలు తీసి రోట్లో వేసి కచ్చాపచ్చాగా దంచి పెట్టుకోవాలి. నీళ్ళు తగలనివ్వకూడదు. మైదాపిండి అప్పడాలపీటమీద వేసి పూరీలలాగా చెయ్యాలి. పూరీలమధ్య పైన తయారుచేసి వుంచుకున్న బటానీగుజ్జు పెట్టి పూరీని మడిస్తే అర్ధచంద్రకారం వస్తుంది. చుట్టూ అతకాలి. మూకుడులో నూనెపోసి కాగబెట్టాలి. అందులో మడిచిన పూరీలను వేసి గోధుమరంగు వచ్చేవరకు వేయించాలి.

★

క్రైమ్ కథ

డిక్కీ

- యర్నాగుల సుధాకరరావు

ఇద్దరూ కలిసి శ్యామ్‌రూమ్‌లో ఫుల్లుగా మందు కొట్టేసి నిద్రలోకి జారుకున్నారు. రూమ్ తలుపులు దబదబమని బాదుతుంటే జానే తెలివితెచ్చుకున్నాడు. ఉదయం పదయ్యింది. తలుపులు తీసాడు. పోలీస్ కుక్కలు. మీదపడిపోతుంటే వాటిని వెనక్కి లాగేసారు పోలీసులు. ఆఎదురుగా లారీ. అక్కడ జనాలు పోగయి ఉన్నారు. లారీమీద వడ్డీల దాస్ శవం ఉంది.

"కారాపు! అక్కడ పోలీసులు చెక్ చేస్తున్నారు. మనం పట్టులో పిట్టల్లా దొరికిపోతాం. డిక్కీలో శవం ఉంది. ఇక్కడ తిరగాడే కుక్కలుంటే అవి డిక్కీ దగ్గరకు చేరి వాసన చూస్తాయి. అప్పుడు మనం కావాలని దొరికిపోతాం. మెల్లగా వెనక్కి తిప్పు. వేరే రూట్‌లో పోదాం" లోగొంతుతో చెప్పాడు శ్యామ్.

కారాపి చూశాడు జాన్. చాలా వాహనాలు ఆపేసి చెక్ చేస్తున్నారు. పోలీసులను చూడగానే కారులో ఉన్న ఇద్దరికి చెమటలు పోసాయి. పెదాలు తడారాయి.

"ఈ అర్ధరాత్రి ఎక్కడో పెద్ద ఎత్తున దోపిడి అయ్యింది. పోలీసులు పట్టణం సరిహద్దుల్లో తనిఖీలు చేస్తున్నారు. అసలు దొంగలు పారిపోయారు. మనం దొరికిపోయాం" అని పలువురు విసుక్కుంటుంటే విని జాన్ వెంటనే పథకం వేసాడు.

శ్యామ్‌ను బ్యాక్‌సీటులో పడుకోమని చెప్పాడు.ఆమధ్య మీనాన్నకు హార్టు ఎటాక్ వస్తే ఎలా ఎగిరెగిరి పడ్డాడో గుర్తుందా. అలా విలవిలలాడిపో పిలిచినా పలకవద్దు. నేను పోలీసులకు చెప్పి తీసుకుపోతాను. ఇంతకు మించి దారిలేదు. వెనక్కిపోకుండా పోలీసులు వెనుకనే ఉన్నారు. శ్యామ్ కారులో వెనుకసీటులో పడుకున్నాడు. జాన్ కారును నేరుగా పోలీసులవద్దకు తీసుకుపోయాడు. "ఏయ్ ఎవరయ్యా నీవు? వెనక్కి పెట్టు. చెకప్ చేయాలి. నీకంటే ముందు వచ్చిన వాహనాల తనిఖీ అయ్యాకనే నీకారు చెకప్"అని పోలీసులు వెనక్కి పట్టుకెళ్లమన్నారు.

"సార్ మావాడికి హార్టుఎటాక్. ఏక్షణం ఏమవుతుందో తెలియడంలేదు. డాక్టర్ దగ్గరకు తీసుకుని పోవాలి. అందుకే నాకారు చెక్ చేయండి వెళ్లాలి" అని చెప్పాడు.సీటులో పడుకున్న శ్యామ్ ఎగిరెగిరిపడుతూ బిర్రబిగుసుకుపోసాగాడు. పోలీసులు లోపలకి చూసి వివరాలు అడిగి వెంటనే వదిలేసారు.కారు దూసుకుపోయింది. బాక్‌సీటులో పడుకున్న శ్యామ్ లేచి 'రేయ్ నటించడం చాలాకష్టం. గుండెలు గుభగుభలాడాయి. తిక్క పోలీసోడయితే వెతకంది వదలడు. అప్పుడేం చేస్తావు?" పక్కనే కూర్చుని అడిగాడు.

"ఈకారు మనది కాదు కదా. అద్దెకు తెచ్చాం. మనకి తెలియదని చెబుతాం.పైగా శవంగాడు నీకో నాకో బంధువు కాడు కదా, వడ్డీ వ్యాపారి. వీడికి అప్పు తీర్చలేక కదా చంపేసాం.వాడివద్ద అప్పు చేసినట్టు నీకు నాకు తప్ప ఎవరికి తెలియదు. వడ్డీ అసలు చెల్లిస్తాం. మాకాగితం తీసుకుని వచ్చేయ్‌రా అంటే వాడు ఎలా వచ్చేసాడో" అని పకపకనవ్వాడు.

"మనం వాడిని సెల్‌కు రింగ్‌చేసి పిలిచాం కదా ఆసెల్ వాడి జేబులో ఉంది. పోలీసులతో మాట్లాడుతున్నప్పుడు మోగిఉంటే డిక్కీలో సెల్ ఏమిటాఅని చూసేవారే. ఎంతప్రమాదం తప్పింది"

"అదేరా నీకు నాకు తేడా. ఖూనీ చేసాక చేతులు దులుపుకోను నేను. వాడి సెల్ స్విచ్ఆఫ్‌చేసి నాజేబులో వేసుకున్నాను. మనమీదకు రాకుండా ప్రతికోణంలో జాగ్రత్తపడ్డాను. మనమిప్పుడు కేవలం మూడు లక్షల రూపాయిలకోసం ఈ వడ్డీల దాస్‌ను చంపేసాం. పారుతున్న నదిలో విశిరేస్తాం. శవానికి యాచకుడిలా చిరిగిన దుస్తులు తొడిగేస్తే యాచకుడు చచ్చాడనుకుంటారు. ఇలా మన దరిదాపులకు పోలీసు రాకుండా జాగ్రత్త పడుతున్నాను"

"రేయ్ నీకున్న తెలివి నాకు పావువంతులేదు.నీవు సూపర్. అందుకే ఇంతకాలం మన నేరాలు ఒక్కటికూడా పోలీసులు దృష్టికి పోలేదు" అని అభినందించాడు శ్యామ్.

రోడ్డుమీద చాలా లారీలు ఆగి ఉన్నాయి. అక్కడే నదికి వెళ్లే తోవ ఉంది.జనాలు విపరీతంగా ఉన్నారు.జాన్ అయోమయంగా చూసాడు. కారాపి కిందకు దిగి అడిగాడు.

నదిలో నలుగురు బాలురు మునిగిపోయారు. వారికోసం నదిలో గాలింపు అవుతోంది మూడు గ్రామాలవాళ్లు నదివద్ద మోహరించారని ఎవరో చెప్పారు. జాన్‌కు తన పథకం బెడిసినందుకు మనస్సు విలవిల లాడింది. అక్కడ చీకటిలో ఆగిఉన్న లారీని చూసాడు. శ్యామ్‌తో కలిసి డిక్కీలో ప్లాస్టిక్ కవర్‌తో చుట్టిన శవాన్ని లారీ మీదకు చేర్చాడు. ఇక లారీవాడే ఎక్కడో ఒకచోట శవం చూసి ఏతుప్పల్లోనో పడేసి పోతాడు. అదో నేషనల్‌పర్మిట్‌లారీ స్టేట్‌మారిపోతుంది" కారు వెనక్కి తిప్పేసాడు.

శ్యామ్ మరోసారి మెచ్చుకున్నాడు. క్షణక్షణం నీవు శవాన్ని వదిలించుకునే యోచన మెచ్చదగ్గదే. దాస్ శవం ఎక్కడ తేలుతుందో ఏమో? సరే నారూమ్‌కి పోయి నిద్రపోదాం. దాస్‌ను చంపడం శవాన్ని వదిలించుకోవడం అన్నీ ఎలా జరిగిపోయాయో అని సీటులోనే ఎగిరెగిరిపడ్డాడు.

ఇద్దరూ కలిసి శ్యామ్‌రూమ్‌లో ఫుల్లుగా మందు కొట్టేసి నిద్రలోకి జారుకున్నారు. రూమ్ తలుపులు దబదబమని బాదుతుంటే జానే తెలివితెచ్చుకున్నాడు. ఉదయం పదయ్యింది. తలుపులు తీసాడు. పోలీస్ కుక్కలు. మీదపడిపోతుంటే వాటిని వెనక్కి లాగేసారు పోలీసులు. ఆఎదురుగా లారీ. అక్కడ జనాలు పోగయి ఉన్నారు. లారీమీద వడ్డీల దాస్ శవం ఉంది. కుక్కలకు వాసన చూపితే ఈఇంటికి వస్తున్నాయి. నిన్ను చూసి పిచ్చెత్తిపోతున్నాయి. ఆనల్ల అంబాసడర్ డిక్కీని వాసన చూసాయి. అక్కడ రక్తపు చుక్కలు లభించాయి. పదా స్టేషన్‌కి "అని వాన్ ఎక్కించారు. అప్పటికే శ్యామ్ లేచాడు. పోలీసులు రూమ్ అంతా గాలించి దాస్ సెల్ హత్యాయుధాన్ని స్వాధీనం చేసుకున్నారు. వాన్ లారీ డ్రయివర్ అయోమయంగా చూస్తున్నాడు.

అతడిని జాన్ అడిగాడు."లారీ మీద శవం ఎలా వచ్చింది?"

"నది ఒడ్డున లారీ ఆపి దాబాలో నిద్రపోయాను.అక్కడే శవం లారీకెత్తి ఎవరో వెళ్లిపోయారు. ఉదయాన్నే లారీని ఈగోదాముకు తెచ్చి అన్‌లోడ్ చేయిద్దామనే సరికి సరుకులు దించే ముఠావాళ్లు శవం చూసి అరిచి గీపెట్టారు. పోలీసులు వచ్చారు పోలీస్ డాగ్సు అక్కడే ఆగిఉన్న నల్లఅంబాసడర్ డిక్కీని వాసన చూసాయి.తర్వాత మిమ్మల్ని గుర్తించాయి."

"శ్యామ్! ఈలారీ మనవీధిలో ఉండే గోదాముకు వస్తుందని తెలియదు. శవాన్ని ఎక్కించాం.తీరా లారీ మనింటి ముందాగి మనల్ని కుక్కల ద్వారా పట్టించేసింది. మనతెలివి ఇలా తెల్లారింది.నేరం దాగదు. ఏదో ఒక చిన్న పొరపాటు మనల్ని పట్టిస్తుంది" అని తల పట్టుకున్నాడు జాన్.

★

కథ

వలస పక్షులు



-వెంకటేష్

నాకా ఊరంటే చాలా ఇష్టం. ఆ ఊరంటే ఎందుకు ఇష్టమంటే నాకు పక్షులంటే ఎంతో ఇష్టం కాబట్టి. ఆ ఊరు పక్షులకు విడిది కాబట్టి.

వేసవి కాలం వచ్చిందంటే చాలు.. ఎన్నో దేశాల నుంచి ఎన్నో రకాల పక్షులు ఆ ఊరికి అతిథుల్లా వచ్చేస్తాయి. ఆ లంకల్లో హాయిగా, స్వేచ్ఛగా విహరిస్తూ, జంటలు కట్టి, సంతానాన్ని కని వేసవి అంతానికి పిల్లలతో సహా తిరిగి వెళ్ళిపోతాయి.

ఈ వివరాలన్నీ నేను పుస్తకాల్లో చదివినవి. రకరకాల పక్షుల, అందమైన ఆ లంకల చక్కటి ఫోటోలు చూస్తేనే ఎంతో ఆనందంగా ఉండేది.

అలాంటిది ఆ ప్రదేశాన్ని స్వయంగా చూస్తే.. ఓహ్.. ఊహించుకుంటేనే అద్భుతంగా ఉంటుంది కదా ఆ దృశ్యం. అయితే అలా ఊహల్లో తృప్తి పడడమూ, పత్రికల్లో వ్యాసాలు చదివీ, ఫోటోలు చూసీ ఆనందించడమూ తప్ప అక్కడికి వెళ్ళి చూసొచ్చే అదృష్టం లేకపోయింది నాకు.

ఈ ఉరుకులు పరుగుల గజిబిజి జీవితాల్లో తినడానికీ, నిద్రపోవడానికీ కూడా సమయం సరిపోవడం లేదే.. ఇక ప్రకృతి ఆరాధనకి సమయమెక్కడ?

చూసేవాళ్ళతో సంబంధం లేకుండా ఎన్నో ఏళ్ళుగా ఆ పక్షులు అక్కడికి వస్తూనే ఉన్నాయి. రకరకాల పక్షులు, అందమైన పక్షులు, వింత వింత పక్షులు, రంగురంగుల పక్షులు, రమ్యమైన పక్షులు.

ఆ మాటకొస్తే ఆ పక్షులే కాదు, మొత్తం ప్రకృతే మనిషిని అలరించగలిగే ఉత్సాహమూ, ఉల్లాసమూ కలిగించగలిగే అందాలతో నిత్యం కనువిందు చేస్తూనే ఉంటుంది. కానీ, మనిషికే ఆ ప్రకృతిని ఆస్వాదించడానికీ, ఆనందించడానికీ తీరిక ఉండటం లేదు.

ఉత్తేజాన్ని నింపే సూర్యోదయం, ఆనందాన్నిచ్చే విరిసిన పువ్వులు, చక్కటి సూర్యాస్తమయం, చల్లని గాలి, మల్లెల పరిమళం, చంద్రుని చల్లదనం.. ఇవన్నీ నిత్యం తమదారిన తాము సౌరభాలు పంచుతూనే ఉంటాయి.

కానీ వాటిని ఆస్వాదిస్తున్న వాళ్ళు ఎందరు?

అనుకోని అదృష్టం తలుపు తట్టినట్టు.. నాకు ఆ ఊరి నుంచే సంబంధం వచ్చింది. ఎంతో ఉత్సాహంతో పెళ్ళి చూపులకు వెళ్ళాను. అమ్మాయి నచ్చింది. నిశ్చితార్థమూ, ఆనక పెళ్ళి.. ఇవన్నీ మూడు నెలలు వ్యవధిలో జరిగిపోయాయి.

అప్పటికి వేసవి కాలం రావడానికి కూడా నాలుగు నెలల సమయముంది.

❦ ❦ ❦

> **'పోన్లే తీర్థాలని ఉద్ధరించే దానివి నువ్వున్నావు కదా... మరి తీర్థమెళ్ళిన దానివి జీళ్ళు తేలేదేం!' అన్నాను నేనూ వెక్కిరిస్తూ. 'ఎక్కడి జీళ్ళు? అసలు దుకాణాలే లేవు. ఇదివరకు ఎన్ని దుకాణాలు?... జీళ్ళు, బుడగలు అమ్మేవాళ్ళు, ఆటవస్తువులు అమ్మేవాళ్ళు, ఐసుబళ్ళూ, అరటిపళ్ళ దుకాణాలూ, మిఠాయి అమ్మే దుకాణాలూ, రంగుల రాట్నాలూ... ఎంతమంది వ్యాపారులు.. ఎక్కడెక్కడి నుంచో వచ్చేవారు. ఇప్పుడెవరూ రావడం లేదు..!"**

సాయంకాలం ఆఫీసు నుంచి అలసి ఇంటికొచ్చేసరికి వేడివేడి కాఫీ, టిఫిన్లతో సేదతీర్చింది దేవి.

ఇక స్నానం కూడా కానిచ్చేస్తే తాజాదనం మళ్ళీ తనువుని చుట్టుకుంటుందని అనుకుంటుండగా తాపీగా సోఫాలో నా పక్కనే కూర్చుంది తను.

మామూలుగా వంటగదిలోకి వెళ్ళిపోయి రాత్రికి వంటపనులు చూసుకునే మనిషి అలా కూర్చుందంటే ఏదో విశేషమే ఉండుండాలి.

"మధ్యాహ్నం మానాన్న వచ్చి వెళ్ళారు" ప్రశ్నార్థకంగా చూస్తోన్న నాతో అంది.

నేననుకున్నట్టు విశేషమే "అలాగా.. దేనికట?" అన్నాను.

"మిమ్మల్ని ఆహ్వానించడానికి"

'ఆహ్వానమా? ఎక్కడికో'

"మా ఊరికి"

"ఎందుకూ?"

"మా ఊరి అమ్మవారి జాతర వచ్చే మంగళవారం!" నేనూ వెళ్ళాలనే అనుకుంటున్నాను. ఆ ఊరి వేసవి అతిథులు ఇప్పటికే వచ్చేసి ఉండాలి. స్నేహితుడొకడిని కెమెరా అడిగాను. వెళ్ళి చక్కటి ఫోటోలు తీయాలి. ఈ విషయం ఇప్పటి దాకా నా భార్యకి చెప్పనే లేదు. ఏదో బిడియం... మొహమాటం.. ఇదేం ఆసక్తి అనుకుంటుందేమోనని.

"ఊఁ.. నీకు చెప్తే సరిపోతుందా! నాకు చెప్పనక్కరలేదా? పిలవని పేరంటానికి వెళ్ళడం మా ఇంటావంటా లేదు" అన్నాను తనని ఏడిపించడానికి.

"రాకపోతే మానెయ్యండి. నేనే వెళ్ళి వస్తాను. పాపం నాన్న మీరుండగానే రావాలని పొద్దున్నే బయలుదేరాడట. దారిలో ఎక్కడో రాస్తారోకో జరుగుతుంటే బస్సులు ఆపేశారట. దాంతో ఆలస్యమైంది. అక్కడికీ మీరొచ్చేదాకా ఉంటానన్నారు. నేనే ఫరవాలేదని పంపేశాను" అంది.

"సరేలే ఆదివారం బయలుదేరితే సరిపోతుందా?"

" ఆఁ!!"

"రెండు రోజులు సెలవు నష్టం. అయినా తప్పదుకదా!" అన్నాను.

దేవి నవ్వుతూ లోపలికి వెళ్ళిపోయింది.

❀ ❀ ❀

అత్తారింటిలో అల్లుడి మర్యాదలన్నీ స్వీకరించి ఒకసారి బయటకు వెళ్ళివస్తానని భుజాన బ్యాగ్ తగిలించుకుని సిద్ధమయ్యాను. 'ఇప్పుడెక్కడికండీ' అంటూ ఆశ్చర్యపోతున్న నా భార్యకి 'తిరిగి వచ్చాక చెప్తాగా' అంటూ బయటపడ్డాను.

ఊరి చివరగా ఉంది గోదావరి.

అక్కడికి చేరి "లంకలోకి వస్తావా?" అడిగాను పడవవాణ్ని

"లంకలోకా? ఎందుకు బాబూ?" ఆశ్చర్యపోయాడతను. నా దుస్తులూ, వేషధారణా, లంకలోకి వెళ్తాననడం ఏదో, ఎక్కడో పొసగడం లేదనుకుంటాను.

"లంకలోకి ఏటా పక్షులు వస్తుంటాయి కదా ఫోటోలు తీసుకుందామని.." చెప్పాను.

"ఇంకా ఎక్కడ పచ్చులు బాబూ.. ఏనాడో రావడం మానేసినాయి గదా...!"

"రావడం లేదా?" ఆశ్చర్యపోయాన్నేను.

"ఎందుకొత్తాయి బాబూ ...గోదాట్లోకి నీళ్ళురాక మేటేసేసింది. జనమేమో దాన్నాక్రమించుకుని పంటలేసేశారు. ఇంకో పక్క వచ్చిన పచ్చుల్ని వేటాడేసి తినేత్తన్నారు. ఇంకెక్కడ్నుంచొత్తాయి బాబూ పచ్చులు?"

నాకు మనసంతా అదోలా అయిపోయింది ఆ మాటలు వినగానే.

కొల్లేరు గుర్తొచ్చింది. అక్కడా అంతే. కొన్ని వేల పక్షులు విడిదికి వచ్చేవి. పునరుత్పత్తి చేసుకుని వెళ్ళిపోయేవి. తర్వాత ఏమైంది? కొల్లేటి సరస్సుని ఆక్రమించుకుని చేపల చెరువులు చేసేశారు. వచ్చిన పక్షుల్ని వేటాడి తినేశారు. పక్షులు రావడం మానేశాయి.

[illegible] లేదు. ఆ వేసవిలో వేరే చెప్పాలా? ఎక్కడ చూసినా గోదావరి ఇసుకతో తప్ప నీటితో కనిపించడం లేదు. అలా ఆలోచిస్తూ వెనక్కి వచ్చేశాను చేసేదేమీలేక.

❀ ❀ ❀

నాకు మామూలుగా ఈ జాతరలూ, తీర్థాలూ అంటే ఆసక్తి ఉండదు. అందుకే నాభార్యని మాత్రమే అమ్మవారి గుడికి పంపించి నేను ఇంట్లోనే

"మా ఊరి అమ్మవారి జాతర వచ్చే మంగళవారం!" నేనూ వెళ్ళాలనే అనుకుంటున్నాను. ఆ ఊరి వేసవి అతిథులు ఇప్పటికే వచ్చేసి ఉండాలి. స్నేహితుడొకడిని కెమెరా అడిగాను. వెళ్ళి చక్కటి ఫోటోలు తీయాలి. ఈ విషయం ఇప్పటి దాకా నా భార్యకి చెప్పనే లేదు. ఏదో బిడియం... మొహమాటం.. ఇదేం ఆసక్తి అనుకుంటుందేమోనని.

ఈ మధ్యనే ప్రభుత్వంలో కదలిక వచ్చి, ఆక్రమణలను అడ్డుకుని కొల్లేటికి పూర్వవైభవం తీసుకొచ్చారు. పక్షుల రాక మొదలైందని విన్నాను.

కానీ ఇక్కడి పరిస్థితి ఏమిటి? ఎవరూ పట్టించుకునేవారే లేరా? గోదావరి జీవనది. నిత్యం ఒడ్డొరుసుకుంటూ ప్రవహిస్తూ, పరవళ్లుతొక్కుతూ ఉండేది గతంలో.

ఇప్పుడా పరిస్థితి లేదు. ఎగువ రాష్ట్రాలు గోదావరినది మీద ఇష్టారాజ్యంగా ఆనకట్టలు కట్టేశాయి. నిండు వర్షాకాలంలో

ఉండిపోయాను. తనూ నన్ను రమ్మని ఒకసారి అడిగింది కానీ ఎక్కువగా బలవంత పెట్టలేదు.

వెళ్ళిన అరగంటకి తిరిగి వచ్చింది. అమ్మవారి ప్రసాదమని అరటిపండు ఇచ్చింది.

"ఎలా ఉంది తీర్థం?!" అడిగాను.

"ఏం తీర్థమో ఏంటో... ఇదివరకు ఎంతో వైభోగంగా జరిగేది. ఇప్పుడందరూ ఫ్యాషన్లు మరిగి తీర్థాలూ, అమ్మవార్లూ అంటే నామోషీ ఫీలవుతున్నారు" అంది నాకూ ఓ చురక అంటిస్తూ.

'పోస్తే తీర్థాలని ఉద్ధరించే వాడివి నువ్వున్నావు కదా... మరి తీర్థమెళ్ళిన దానివి జీళ్ళు తేలేదేం!' అన్నాను నేను వెక్కిరిస్తూ. 'ఎక్కడి జీళ్ళు? అసలు దుకాణాలే లేవు. ఇదివరకు ఎన్ని దుకాణాలు?... జీళ్ళు, బుడగలు అమ్మేవాళ్ళు, ఆటవస్తువులు అమ్మేవాళ్ళు, గాజులవాళ్ళూ, అరటిపళ్ళ దుకాణాలూ, మిఠాయి అమ్మే దుకాణాలూ, రంగుల రాట్నాలూ... ఎంతమంది వ్యాపారులు.. ఎక్కడెక్కడి నుంచో వచ్చేవారు. ఇప్పుడెవరూ రావడం లేదు..!"

ఆ రాణి వాక్యాలకి ఉలిక్కిపడ్డాను. నిజమే.. వాళ్ళేకాదు... హరిదాసులూ, గంగిరెద్దుల వాళ్ళు, తోలుబొమ్మల వాళ్ళు, పగటి వేషగాళ్ల లాంటి ఎందరో పల్లెల్లోకి వచ్చేవారు. ఆ కళల్నీ, కళాకారుల్నీ అన్నంపెట్టి ఆదరించేది పల్లె. ఇంత గ్రాసమిచ్చి పంపించేది.

ఇప్పుడు అవి చూసేవాళ్లూ లేరు. చేసేవాళ్ళూ లేరు. ఎక్కడైనా ఆదరణ ఉన్నచోటికే, అనుకూల వాతావరణం, సహజమైన వాతావరణం ఉన్నచోటికే వచ్చేది వలస పక్షులైనా, మనుషులైనా. మన చేతులారా మనం ప్రతికూల పరిస్థితులు సృష్టిస్తే ఎవరొస్తారు? ఆదరించని ఇంటికి అతిథులెలా వెళతారు? నా ఆలోచనల్లో నేనుండగానే ప్రసాదం తీసుకుని ఇంట్లోకి వెళ్ళిపోయింది దేవి, వాళ్ల అమ్మానాన్నలకి ఇవ్వడానికి. ★

బూజుభావాల పెళ్లిపుస్తకం

పెళ్లంటే నూరేళ్ల పంట అంటారు. దానికి సంబంధించిన ప్రాచీన భావాలను మంత్ర తంత్రాలను ఆచారాలను గుదిగుచ్చి నేటి పరిస్థితులనూ ప్రస్తావిస్తూ రూపొందించిన పుస్తకం 'వివాహ వేదం'. పెళ్లి ఇద్దరు వ్యక్తులకు సంబంధించిందే అయినా సమాజ చట్రంలోనూ దానికి ఒక ప్రత్యేక స్థానముంటుంది. పెళ్లికి మన దేశంలో అమిత ప్రాధాన్యతనివ్వడమే కాదు, పెళ్లి లేకపోతే జీవితమే లేదనేంత విపరీత ధోరణులు కూడా వుంటాయి. అది కూడా ప్రధానంగా పురుషుల కోణం నుంచి చూడడం, అందుకు అనుగుణమైన రీతిని, నీతిని మహిళలపై రుద్దడం ఇందులో ముఖ్యాంశం. కన్యాశుల్కం పేరిట వృద్ధులు ముక్కుపచ్చలారని పాపలను పెళ్లాడి వితంతువులను చేసినప్పుడు, కట్నం పేరుతో నవవధువులను కాల్చి బూడిద చేసినప్పుడు కూడా బలైంది మహిళలే.. పాశ్చాత్య దేశాల్లో కంటే మన దేశంలో కుటుంబ వ్యవస్థ ఎక్కువ బలంగా వున్నట్టు చెబుతుంటారు. అందుకు కారణం హైందవ సంస్కృతీ వైశిష్ట్యం అని కీర్తిస్తుంటారు. ఇది కూడా పాక్షిక సత్యమే. పైగా ఇలా మాట్లాడేవారు కుటుంబ జీవితంలో అంతర్గర్భితమైన అసమానతలను పట్టించుకోరు.

వివాహవేదం
-సింహప్రసాద్,
పేజీలు-526, ధర-రూ.200/-,
ప్రతులకు : సింహప్రసాద్,
401, మయూరి ఎస్టేట్స్,
ఎమ్ఐజి 2-650, కెపిహెచ్‌బి,
హైదరాబాద్-500072.

రచయిత సింహప్రసాద్ టిటిడి ఆర్థిక సహాయంతో అందించిన ఈ పుస్తకం కూడా ఆ ప్రాతిపదికపైనే రూపొందింది. అనేక అశాస్త్రీయ భావనలు మూఢ నమ్మకాలు చోటు చేసుకున్నాయి. అసలు ఈ దేశంలో కూడా బ్రాహ్మణీయ వివాహ వ్యవస్థ పరిధిలోకి రాని జనం అసంఖ్యాకంగా వున్నారు. కాని రచయిత సంప్రదాయ వివాహాన్ని ఉత్కృష్టతకు మారు పేరుగా చూపించడానికే ప్రయాస పడతారు. భిన్నమైన వాదనలను కొన్నిటిని రేఖామాత్రంగా ప్రస్తావించినా అందులోనూ లౌక్యమే అధికం. పురుషాధిక్యతా ప్రధానమైన వివాహ చట్రాన్ని క్రతువులను (కన్యాదానం, గర్భాదానం వగైరా) కూడా తుచ తప్పక బలపర్చారు. ఇలాటి పుస్తకం శ్రీశ్రీ ప్రచురణల తరపున వెలువడడం సముచితంగా వుందని ముందుమాటల రచయితల్లో ఒకరైన వేదగిరి రాంబాబు పేర్కొనడం ఆశ్చర్యమే. పైగా ఆయన తాపీ ధర్మారావు 'పెళ్లి దాని పుట్టుపూర్వోత్తరాలు' పుస్తకాన్ని ప్రస్తావించడం ఇంకా విడ్డూరం. తాపీ వారు తన కాలానికి వున్న రకరకాల వివాహ రీతులను సామాజిక చారిత్రిక కోణం నుంచి ఆవిష్కరించారు. అది వైజ్ఞానిక దృక్పథం కాగా ఇది దాదాపుగా ఛాందసాలను సమర్థించే గ్రంథం. దానికి తీపి పూతలా ఏవో ఆధునిక ఆచ్ఛాదనలు.. అంతే. 'వివాహవేదం' అన్న పేరుకు తగ్గట్టే ఇది పూర్తిగా కాలం చెల్లిన సంప్రదాయాలను తెలుసుకోవడానికి పనికి వస్తుంది. అయితే ఎవరు ఎంత చెప్పినా జీవిత వాస్తవాలే ఇలాటి వాటినుంచి జనాన్ని దూరం చేస్తాయి. భయంతోనో భక్తితోనో సంప్రదాయాలను అనుసరించేవారు కూడా నిజంగా ఈ మూఢభాష్యాలతో పూర్తిగా ఏకీభవించరన్నది ఖచ్చితంగా చెప్పొచ్చు. పెళ్లివిషయంలో యువతీయువకులను నవ భావాల వైపు నడిపించే వైజ్ఞానిక ప్రజాస్వామిక కోణాలు ఆవిష్కరించడమే ఇప్పుడు నవీనదృష్టితో ముఖ్యం.

- తెర

లాల్‌గడ్‌పై సమగ్ర సమాచారం

సిపిఎం నాయకుడు సీతారాం ఏచూరి ఇటీవల ఢిల్లీలో మాట్లాడుతూ మావోయిస్టుల పట్ల కాంగ్రెస్ నేతల వైఖరిలో విచిత్రమైన వైరుధ్యాన్ని ఎత్తి చూపారు. దేశానికి వారి తీవ్రవాదమే ప్రధాన సవాలు అని ప్రధాని మన్మోహన్ సింగ్ చెబుతుంటే ఆయన క్యాబినెట్‌లోనే మంత్రిగా వున్న మమతా బెనర్జీ అదే మావోయిస్టులతో చెట్టపట్టాలేసుకుని తిరుగుతున్నారు. ఉభయులూ కలసి పశ్చిమ బెంగాల్‌లోని లాల్‌గడ్‌లో దారుణ హత్యాకాండ సాగిస్తున్నారు. ఇప్పుడు చత్తీస్‌ఘర్‌లో మావోయిస్టులతో ఎన్‌కౌంటర్ జరిగితే ఆ వార్తాకథనాలు ప్రసారమైన తీరు వేరు. లాల్‌గడ్‌లో పరిణామాలను నివేదించిన తీరు వేరు. అక్కడ మావోయిస్టులు విముక్తి వీరులైనట్టు ప్రచారం పొందారు. వారి వల్ల మార్క్సిస్టు పార్టీ వామపక్ష సంఘటన చిక్కుల్లో పడిపోవాలన్న దుర్బుద్ధి దీనివెనక సుస్పష్టం. ఉద్రిక్తతలను ఉపశమింపచేయడంలో ప్రభుత్వ చర్యలు ఫలప్రదమైనందున మీడియాలో దుమారం కొంత సద్దుమణిగినా దాడులు హత్యలు కొనసాగుతూనే వున్నాయి. ఇందుకు సంబంధించిన నిజానిజాలు, ఇతర కోణాలు మాత్రం తగినంత ప్రచారం పొందడం లేదు. ఈ పరిస్థితుల్లో సిపిఎం కేంద్రకమిటీ లాల్‌గడ్‌కు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ఈ పుస్తకం ద్వారా అందించింది. ఈ ఘటనల రాజకీయ నేపథ్యం, మమతా మావోయిస్టు కూటమి తొలుత నందిగ్రామ్‌లో ఆవిర్భవించడం,లాల్‌గడ్‌లో పథకం ప్రకారం జరిగిన పరిణామాలు తేదీల వారీగా సోదాహరణంగా సాక్ష్యాధార సహితంగా ఈ పుస్తకంలో చూడగలము. మావోయిస్టు ఘాతుకాలకు బలైన వారి వివరాలు, ఫోటోలతో పాటు అధికార అనధికార నివేదికలను, హిందూ వంటి పత్రికల కథనాలను కూడా ఇవ్వడం వల్ల వాస్తవాలు తెలుసుకోవడానికి అవకాశముంటుంది. మావోయిస్టు వ్యూహాలలోని వైరుధ్యాలను, వారిని ఉపయోగించుకోవడానికి తృణమూల్ కాంగ్రెస్ తహతహను కూడా కళ్లకు కట్టే ఈ పుస్తకం రాజకీయాలు తెలుసుకోగోరేవారంతా తప్పక చదవాలి.



మమత, మావోయిస్టుల
హింసా రాజకీయాలను తిప్పికొట్టండి
పేజీలు-48, ధర-రూ.5/-,
ప్రతులకు : ప్రజాశక్తి బుక్‌హౌస్
1-1-187/1/2, చిక్కడపల్లి,
హైదరాబాద్.

- పీపీ



ప్రపంచ పొడగరి

'ఏంట్రా బాబూ! ఇంత పొడవున్నాడు? చిన్నప్పుడు పొట్లకాయలు మింగేశాడా ఏంటి? వీడంత పొడవు మరొకడుండడేమో!' అనిపిస్తుంది ఇతగాడిని చూస్తుంటే.

మొదటి విషయం మనకు తెలీదుకానీ... రెండవది మాత్రం కరెక్టే. నిజంగానే ఇతను ప్రపంచ పొడగరి. పేరు సుల్తాన్ కోసెన్. టర్కీ వాసి. ఎత్తు సింపుల్‌గా 8 అడుగుల ఒక అంగుళం. వయసు 26 ఏళ్లే. తనకు పదేళ్ల వయసు వరకు సాధారణ పిల్లవాడిగానే వున్నాడు. ఆ తర్వాతే అసలు సమస్య మొదలైంది. విపరీతమైన పొడవు పెరగసాగాడు. పిట్యుటరీ గ్రంథి అసాధారణత్వం మూలంగా ఇది జరుగుతోందని వైద్యులు గుర్తించారు. పైగా అతని కళ్ల వెనక భాగంలో వున్న కణితిని తొలగించారు. దాంతో పెరుగుదల ఆగిపోయినా .... భారీ కాయం మూలంగా ఇతర ఆరోగ్య సమస్యలు మొదలయ్యాయి. మోకాళ్లమీద బాగా వత్తిడి పడుతుంది. అందుకనే రెండు చేతుల్లోనూ కర్రలు పట్టుకుని వాటి సాయంతో నడుస్తుంటాడు. కోసెన్ తోబుట్టువులు మామూలుగానే వుంటారు. ఇతనే.... పొడవు మూలంగా పాఠశాల విద్య కూడా కొనసాగించలేకపోయాడు. అడపాతడపా పొలం పనులు చేస్తుంటాడు. అయితే ఈ అసాధారణ పొడవు మూలంగా కొన్ని లాభాలు కొన్ని నష్టాలు వున్నాయంటాడు కోసెన్. లాభాలేంటంటే... ఇంట్లో బల్బులు, కర్టెన్లు మార్చడం, ఎత్తుమీదున్న వస్తువులు తీసివ్వడం, దూరం నుంచి వస్తున్న మనుషులను, వాహనాలను చూసి చెప్పడం వంటివి తను మాత్రమే చేయగలగడం. ఇంక నష్టాలేంటంటే... సాధారణ జీవితాన్ని గడపలేకపోవడం. ప్రపంచ పొడగరిగా గిన్నిస్ బుక్ రికార్డులకెక్కాక మొట్టమొదట చేసేదేంటంటే... తన సైజుకు తగ్గ కారును ఏర్పాటు చేసుకుని ప్రపంచం చుట్టి రావాలనుందంట. బెస్టాఫ్ లక్ చెప్పేద్దామా!





కాకి బలగం

ఒక అడవిలో పెద్ద మర్రి చెట్టు ఉంది. ఆ చెట్టు మీద కాకి జంట చేరింది. రెండూ కొమ్మలలో చూడ చక్కని గూడు కట్టుకున్నాయి.

ఆడతా పాడతా సుఖంగా బతక సాగాయి. కొంత కాలానికి ఋతువు వచ్చింది. ఆడ కాకి గుడ్లకు వచ్చింది.

గుడ్లు కూడా పెట్టింది. పొదగ సాగింది. గుడ్ల లోంచి వచ్చాయి, బుల్లి బుల్లి కాకి పిల్లలు! వాటిని చూసి కాకి దంపతులు సంబర పడ్డాయి. ఆడాయి, పాడాయి. సంబరం చేసుకున్నాయి. 'కాకి బావకు, కాకి అక్కకు బుల్లి బుల్లి పిల్లలు పుట్టాయోచ్!'

అంటూ పక్షులన్నీ ఆ సంబరంలో తేలిపోయాయి. మర్రి చెట్టు కిందే ఓ పుట్ట ఉంది. పుట్టలో ఏ నాటి నుంచో ఓ నల్ల తాచు కాపరం ఉంటోంది. దానికి ఈ సంగతి తెలిసింది. లొట్టలు వేసింది!

ఓ రోజు కాకి జంట మేతకు పోయింది. పాము జర జరా పాకుతూ చెట్టు మీదకు ఎక్కింది. గూటిలో వున్న కాకి పిల్లలను గుట గుట మింగేసింది. సాయంకాలం కాకి జంట గూటికి చేరింది. గూటిలో పిల్లలు లేవు. కాకి గుండె బద్దలయింది.

ఆ రోజు కాదు. ఆ తరవాత ప్రతిసారీ కూడా పాము అలాగే చేస్తా ఉంది. కాకి గుడ్లు పెట్టి పిల్లలను చేయటం. ఏదో వేళ అవి మాయం కావటం! చివరికి ఇది నల్ల తాచు పనే అని తేలింది.కడుపు శోకంతో తల్లడిల్లుతున్న కాకక్కకు అది తెలిసింది. కోపంతో ముక్కును టక టక లాడించింది. పొరుగున ఉంటూ ఇంత ద్రోహమా అని తల్లడిల్లింది!

ఏమయ్యా మగడా ఏం చేస్తావు? ఈ పాము పీడ ఎలా విరగడ కావాలి? - అని కాకయ్యను నిలదీసింది.కాకయ్యకూ కడుపు శోకం లేకపోలేదు. అయినా బాధ అణుచుకుని అన్నాడు."ఏం చేద్దామే! మనకన్నా పాము బలమైనది.ఏది జరిగినా తల వాల్చి బతకాలి. అంతకన్నా మనం ఏమీ చేయలేం కదా"

"ఏమీ చేయలేమా? ఏదో ఉపాయం చూడు. ప్రతిసారీ బిడ్డలను కని వాడి పొట్టన పెడతామా. అలా వీలు లేదు!"

అని కచ్చితంగా చెప్పింది కాకమ్మ. కాకయ్యకు ఏమీ పాలు పోలేదు. బుర్ర గోక్కున్నాడు.

"వెనకటికి మా పెద్దల కాలంలోనూ ఇలాగే జరిగింది. అప్పుడు వాళ్లు ఏదో ఉపాయం చేశారు. ఆ పీడ వదిలించుకున్నారు. ఇప్పుడు అలా కుదరదే..." అన్నాడు విచారంగా.

"ఏం ఉపాయం? ఏం చేసారప్పుడు?" అడిగింది కాకమ్మ.

"అదా ! వందో, రొండొందల ఏళ్లో అయి ఉంటుంది. అప్పుడు ఒక పాము ఇట్టాగే చేస్తా ఉండేది. అది కూడా మా ముది ముత్తవ్వల గూడులోనే.

" ఆ పక్కనే కొలను ఉండేదట. అందులో రాజ కుమార్తెలు జలకాలు ఆడేవారు. వారు నగలు పక్కన బెట్టి కొలనులో దిగటం అలవాటు. మా ముది ముది ముత్తాత అది చూసాడు. ఒక వజ్రాల హారం ముక్కున కరుచుకున్నాడు. నేల బారున ఎగర సాగాడు. రాజ కుమార్తెలు, చెలికత్తెలు ఘొల్లుమన్నారు. భటులు ఆ కేకలు విన్నారు. మా ముది ముత్తాత వచ్చి వచ్చీ హారం ఆ పాము పుట్టలో వేసాడు. తను చెట్టు ఎక్కి కూర్చున్నాడు. భటులు పుట్ట తవ్వారు. పామును చంపి హారం తీసుకున్నారు. ప్చ్! మనకు ఆ అదురుష్టం లేదు. రాజులు పోయారు. కాలం మారింది. ఏం చేయగలం! నిట్టూర్చాడు కాకయ్య. కాకక్క రోష పడింది. "ఏం మొగుడువయ్యా నువ్వు. కాలం మారితే కత కూడా మారాలి. రాజులు పోయినా మనం ఉన్నాం. మన బలగం ఉంది. ఒక పామును చంపటానికి రాజులు పుట్టుకు రావాలా. కాకులం అందరం కలిసి దాని భరతం పట్టలేమా? ఆ మాత్తరం రోసం లేని వాడివి ఉండి ఎందుకు?" దగ్గరగా పిలిచి కాకక్క కాకి బావ చెవిలో ఏదో చెప్పింది.

కాకి బావ సంతోషంగా రెక్కలు టప టప ఆడించాడు. కొన్నాళ్లు గడచాయి. కాకమ్మ మళ్లీ గుడ్లు పెట్టి పొదిగింది. ఆ పొద్దుట నుండీ గుడ్లు పిల్లలు అవుతా ఉన్నాయి. కావ్ కావ్ మని కాకి దంపతులు అడవి అంతా చక్కరలు కొట్టాయి. ముందే చెప్పాయో, ఏమో అడవిలో కాకులన్నీ చేరాయి. చుట్టు పక్కల చెట్ల మీద దాగున్నాయి. చెట్టు చుట్టూ ఆకు ఆకుకూ ఒక కాకి అలా వదిగిపోయాయి.

మధ్యాహ్నం అయ్యింది. పాము నెమ్మదిగా పుట్టలోంచి తల పైకి పెట్టింది. చుట్టూ చూసింది. "అంతా బాగానే ఉంది' అనుకుంది.

జర జరా చెట్టు మీదకి పాకింది. కాకి జంట బిగ్గరగా అరిచింది. చెట్ల కొమ్మల లోంచి కాకులు అన్నీ ఒక్కసారి లేచాయి. కావ్ కావ్ మంటూ పాము మీద దాడి చేసాయి. ఇనప ముక్కులతో పొడవసాగాయి. చెట్టు మీద పాముకు స్థాన బలం లేదు. అందువలన ఎదురు దాడి చేయలేక పోయింది. కనీసం కాకుల పోట్లు ఆపుకోలేక పోయింది. దబ్మని కింద పడిపోయింది. అప్పటికే కాకులు దాని కళ్ళు పొడిచేసాయి. ఒళ్ళు చీరేసాయి. పుట్టలో కలుగు ఎక్కడ ఉందో కూడా తెలుసుకోలేకపోయింది. కాకులు దానిని పొడిచి పొడిచి చంపాయి.ఆ రోజు అడవి అంతా నిజంగా పండగ. కాకి జంటకు బిడ్డలు దక్కిన సంతోషం. ఆగర్భ శత్రువు పాము చచ్చిన ఆనందం. పక్షి జాతి గుండెలలో తంగేళ్లు పూచాయి!